# స్వర్గవనము

# BAGH - E - JANNAT


పరిశోధకుల వ్యాసాలు

మౌలానా వహీదుద్దీన్ ఖాన్

ఇస్లామీ కేంద్రం ప్రచురణలు
మక్తబా అర్రిసాల, న్యూఢిల్లీ

## Explore our Digital Resources







**Goodword Quran App**
Download the free app and access the complete text and audio of the Quran in numerous languages


**Ebooks**
Inspire yourself with a range of free ebooks on peace and spirituality

**Audiobooks**
A range of free audiobooks to keep you inspired and motivated

## Books on Peace and Spirituality








**The Seeker's Guide**
Questions on God, Islam, peace, spirituality and wisdom.

**Discovering God**
Discover God and His attributes by reflecting on nature, universe and life's events.

**Leading A Spiritual Life**
The art of spirituality is to extract food for the soul from life's different circumstances.

# స్వర్గవనము
# BAGH - E - JANNAT

పరిశోధకుల వ్యాసాలు

**మౌలానా వహీదుద్దీన్ ఖాన్**

**సిస్లామీ కేంద్రం ప్రచురణలు**
**మక్తబా అర్రిసాల, న్యూఢిల్లీ**

# BAGH - E - JANNAT

**By Maulana Wahiduddin Khan**

No prior permission is required from the publisher
for translation of this book and publication of its
translation into any language.

**Price : 20-00**

Published by :
**HABIB MOHD**
1272, Road No. 63,
Jubliee Hills, Hyderabad - 500 033

# విషయ సూచిక


1. దైవాన్ని విశ్వసించడమంటే... 4
2. దైవ సామీప్యం పొందిన వారు 5
3. దైవానికి పొరుగున ఉండేవాడు 6
4. వడ్డించిన విస్తరి 7
5. దైవసామీప్యానికి మరోపేరే స్వర్గం 8
6. స్వర్గమే మహదానుగ్రహం 9
7. దివ్యదృష్టి 10
8. ఆరాధించేవారు 11
9. సంపూర్ణ ప్రపంచం 12
10. చీకటి తరువాత వెలుగు 13
11. తమస్సు తొలగిపోతుంది 14
12. ఆశలలోకం 15
13. పోగొట్టుకున్నవాడు పొందకపోడు 16
14. తస్మాత్ జాగ్రత్త! 17
15. విశ్వజనీన ధర్మం 18
16. ఇస్లామీయ జీవితం 19
17. విశ్వాసి దేవుని కర్మాగారం లాంటివాడు 20
18. కనీసం తప్పును ఒప్పుకుంటే... 21
19. సహనం 22
20. దైవవృక్షం 23
21. స్వర్గలోకపు వారసత్వం 24
22. శుభాత్మల ఎన్నిక 25
23. రెండు రకాల జీవులు 26

| | | |
|---|---|---|
| 24. | కృతజ్ఞతాభావం | 27 |
| 25. | రుజువర్తనాలు | 28 |
| 26. | అడిగితేవాడే పొందుతాడు | 29 |
| 27. | స్వర్గం పౌరులు | 30 |
| 28. | దైవదాస్యం : దాని స్థానం | 31 |
| 29. | వృక్షంలో గుణపాఠం | 32 |
| 30. | స్వర్గానికి వారసులు | 33 |
| 31. | పరలోకంలో జీవించేవారు | 34 |
| 32. | స్వర్గానికి వారధి | 35 |
| 33. | స్వర్గం ఎవరిసొత్తు? | 36 |
| 34. | ఎవరు స్వర్గవాసి? | 37 |
| 35. | మూల్యం చెల్లించకపోతే? | 38 |
| 36. | సదాచరణకు సజీవతార్కాణం | 39 |
| 37. | స్వర్గపు బాటసారి | 40 |
| 38. | స్వర్గీయనైతికత | 41 |
| 39. | స్వర్గవాసులు | 42 |
| 40. | కంటిచలువ లభించినప్పుడే... | 43 |
| 41. | స్వర్గపు పుష్పం | 44 |
| 42. | దైవికగుణాలు | 45 |
| 43. | దేవునికోసం రాజీపడేవారు | 46 |
| 44. | స్వర్గానికి అర్హమైన నడవడిక | 47 |
| 45. | దేవుని ప్రతినిధి | 48 |

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

# దైవాన్ని విశ్వసించడమంటే...

దేవుడు అన్నిరకాల గుణాలకు నిలయమైనవాడు. అతని శక్తి ఒకచోట వెలుగు రూపంలో గోచరిస్తే మరోచోట వేడి ఉష్ణోగ్రతల రూపంలో వ్యక్తమవుతుంది. ఒకచోట అది పదార్థాన్ని పైరుపచ్చగా మారుస్తుండగా వేరొకచోట దాన్ని పారే ఏరుగా చూపిస్తోంది. ఒకానొక చోట అది రంగు రూపంలో తన గొప్పతనాన్ని చాటుకుంటుండగా ఇంకొకచోట అది రుచి, సువాసనల రూపంలో బహిర్గతమవుతుంది. కొన్నిచోట్ల దైవ శక్తి వల్ల కదలికల అద్భుతాలు కానవస్తుంటే మరికొన్ని చోట్ల ఆకర్షణల అద్భుతాలు అగుపిస్తున్నాయి.

ఇన్ని అద్భుతాలున్న దైవాన్ని గ్రహించడం అంటే అది మామూలు విశ్వాసం కాజాలదు. ఇలాంటి దైవాన్ని విశ్వసించిన మనిషి అంతరంగం జ్యోతిర్మయం కావాలి. అవిశ్వాసం అతని మనసుకు, మస్తిష్కానికి తృప్తి, ప్రశాంతతను చేకూర్చగలగాలి.

మనిషి రుచికరమయిన ఒక ఫలాన్ని తినగానే అతని మనసు ఎంతో సంతృప్తినొందుతుంది. అతనొక శ్రావ్యమయిన గీతాన్ని వినగానే తమను ఆనందంతో పులకిస్తుంది. మరి సకల సుగుణాలకు కేంద్ర స్థానమయిన దైవాన్ని పొందగలిగిన మనిషి అచేతనంగా ఉండగలడా?

నిజంగా దైవాన్ని పొందడమంటే ఏమిటి? అదొక సుగంధ పరిమళమైతే మనిషి దానిమత్తులో మునిగిపోవాలి. అదొకరయితే అతని మనోమస్తిష్కాలు సంతోషాన్ని, సంతృప్తిని ఆస్వాదించాలి. అది అతని చూపులను ఆశ్చర్యంలో ముంచెత్తే అందం కావాలి. అది అతని వీనులకు మధురాతిమధురమయిన విందునిచ్చి దాన్ని తను ఎన్నడూ మరువనట్లే చేసే గేయం కావాలి. యదార్థానికి ఏ దైవమైతే ఈ గుణాలన్నింఇనీ సృజించాడో ఆయన స్వయంగా ఈ గుణగణాలకు తరగని నిధిలాంటివాడు. ఎవరయినా ఆ దేవుని సాంగత్యాన్ని పొందాడంటే అతను ఆయన యొక్క స్వర్గాన్ని చేరుకున్నాడన్నమాట. ఏ వ్యక్తయినా రంగురంగుల, పరిమళ భరితమయిన నందనవనంలోకి వెళ్లి స్థిరపడటం ఎటువంటిదో ఇదీ అలాంటిదే. మూర్తీభవించిన కాంతికి ఇరుగుపొరుగున మకాంవేయడం ఎంతో ఇదీ అంతే.

# దైవ సామీప్యం పొందినవారు

దేవుని నిజమైన దాసుడెవడంటే, దేవుని గొప్పతనాలను, ఔన్నత్యాలను తలచుకున్నప్పుడు నిలువెల్లా అతనిలో విధేయతా భావం తొణికిసలాడుతుంది. అతను దైవాన్ని ఎలా చూస్తాడంటే ఆ ఊహాభయంతో అతని హృదయాంతరాళాలు ప్రకంపిస్తాయి. శరీరంపై రోమాలు నిక్కపొడుచు కుంటాయి. అందరికన్నా ఎక్కువగా దైవానికి భయపేవాడే, అందరికన్నా ఎక్కువగా దైవాన్ని ప్రేమించిన వాడే తన ధ్యాసంతా దైవంపై కేంద్రీకరించిన వాడే నిజానికి దైవాన్ని పొందాడు.

అటువంటి సంకల్పశుద్ధి గల వ్యక్తి ఖుర్‌ఆన్‌ను పఠించసాగితే అతని ఆంతర్యం ఎలుగెత్తి చెబుతుంది – "దేవా! నా మార్గదర్శకత్వం కొరకు నీ దివ్యవచనాలను అనుగ్రహించి నాపై మహోపకారం చేశావు! లేకపోతే నేను అజ్ఞానపు బలు చీకట్లలో తచ్చాడుతూ ఉండేవాణ్ణి : దైవ ప్రవక్త (సఅసం) ఆచరణ (సున్నత్)ను చూడగానే, 'దేవుడు ఎలాంటి అసాధారణమయిన ఏర్పాట్లు చేశాడు!? ఆయన తన ప్రవక్తలో మార్గదర్శకత్వపు నిష్కళంకమయిన ఆదర్శాన్ని నెలకొల్పడమే గాక చరిత్రలో దాన్ని శాశ్వతమయిన వెలుగు స్తంభంగా భద్రపరిచాడు.' అతను 'సజ్దా' చేయబోతూ తలను నేలకు ఆన్చగానే, తన ప్రభువు తనను ఆయన కారుణ్యఛాయలోకి తీసేసుకున్నాడన్న అనుభూతిని పొందుతాడు. అతనేదయినా ఆహార పదార్థాన్ని నోట్ల వేసుకోగానే, ఆసాంతం అతని శరీరం దేవుని మహోపకారపు ప్రవాహంలో పరవళ్ళు తొక్కుతుంది. 'నా జీవికకోసం స్వాదిష్టమయిన, రుచికరమయిన ఆహారాన్ని అనుగ్రహించిన అతను మంచి నీళ్లను త్రాగుతున్నప్పుడు అతని కళ్లగుండా ఆనందాశృవులు టపటపా రాలుతాయి. 'స్వామీ! నువ్వే గనక నా దాహాన్ని తీర్చకపోతే నా దప్పిక తీరే దారి మరేదీ లేదు' అని అతని అధరాలు అప్రయత్నంగా సాక్ష్యమిస్తాయి.

# దైవానికి పొరుగున ఉండేవాడు

దైవాన్ని పొందిన వ్యక్తి ప్రపంచజీవితంలోనే దైవానికి పొరుగువాడై పోతాడు. అతని ఆత్మదైవకాంతిలో స్నానమాడుతుంది. పూలసరసం మనిషిని కోమలమయిన అనుభూతుల్లో ముంచెత్తుతుంది. కాగా, మనిషిదైవాన్ని పొంది కూడా అతను దైవత్వపు అనుభూతులకు లోనవకుండా ఉండటం ఎలాసాధ్యం?

చాలా మంది, తాము దైవ సామీప్యం పొందామని భావిస్తారు. కాని వారు నిజానికి దైవానికి అత్యంత దూరంలో ఉంటారు. వారు దైవవిషయాలెన్నో చెబుతారు. కాని వారింతవరకు దైవాన్ని తెలుసుకునే లేదని స్వయంగా వారి ఉనికే వారికి సాక్ష్యమిస్తూ ఉంటుంది.

వారు దేవుని ఊసి ఎత్తుతారు. కాని వారి నోట్లో దైవికమయిన తియ్యదనపు పంచదార కరగదు. వారు దైవసామీప్యం పొందినట్లు పదేపదే ప్రకటించుకుంటూ ఉంటారు. అయితే దేవుని పూవనపు సువాసన ప్రభావం వారి హృదయాలపై ఏమాత్రం పడదు. దేవుని పేరుపై వారు ఎంతో సందడి చేస్తూ ఉంటారు. కాని దేవుని కాంతిమంతమయిన కడలిలో స్నానమాడిన గుర్తేదీ వారి శరీరాలపై గోచరించదు. స్వర్గం తమకే ప్రత్యేకమని వారు తలపోస్తూ ఉంటారు. కాని స్వర్గవనపు గాని వారిని సోకనయినా లేదు.

ఎవరి నామస్మరణైతే హృదయజగత్తులో ఎలాంటి ఆక్షేపణను రేకెత్తించదో ఆ దేవుడు ఎంత విచిత్రమైనవాడు!

స్వర్గ ప్రవేశపు టిక్కెట్టు జేబులో వేసుకుని తిరుగుతూ కూడా మనిషి తన ప్రవర్తన ద్వారా తాను స్వర్గవాసినని నిరూపించుకోలేకపోతున్నాడంటే ఆ స్వర్గం ఎంత విచిత్రమైనదై ఉంటుంది? పరలోకపు శాశ్వతమయిన వారసత్వం పొంది ఉండి కూడా క్షణభంగురమయిన ప్రాపంచిక వస్తువుల పట్ల మోజు పడుతున్న ఈ పరలోక వాసులు ఎటువంటి వింత మనుషులు?

అహ్! వారు దైవాన్ని పొందామని చాటుకుంటున్నారే గాని నిజంగా వారింత వరకు దైవాన్ని తెలుసుకోనేలేదు.

# వడ్డించిన విస్తరి

ఏ విధంగానయితే విశ్వాసి (మోమిన్)కి స్వర్గం వడ్డించిన విస్తరో అదేవిధంగా ఈ ప్రపంచం అతని కొరకు ఆధ్యాత్మిక సామాగ్రితో నిండి ఉన్న విస్తరి వంటిది. చల్లని కోమలమైన గాలి తెంపర అతని శరీరాన్ని స్పర్శించగానే దైవికమయిన ఏదో భాగం తనకు దక్కినట్లే అతను తాదాత్మ్యం చెందుతాడు. పరవళ్లు తొక్కే నదీనదాలపై దృష్టిపడగానే దైవకారుణ్యం పొంగిపొరలుతున్న భావనే అతనికి కలుగుతుంది. పక్షుల కిలకిలరావాలు అతని చెవులకు సోకగానే దైవకీర్తనలతో అతని హృదయవీణ ఝుమ్మని మోగుతుంది. ఏ మనిషికయితే ఈమాన్ (విశ్వాసం) దృష్టి ప్రాప్తమవుతుందో అతనికి ప్రపంచంలోని ప్రతి వస్తువులోనూ దైవనిదర్శనాలు కనిపిస్తాయి.

వృక్షాన్నే చూడండి. అదొక మామూలు కొమ్మల సముదాయమే. కాని దాని పైనే అత్యంత అందమైన పూలు వికసిస్తాయి. చూట్టానికి అది ఎండి కొయ్య మాదిరిగానే ఉంటుంది. అంతకన్నా అది ఎండిపోయిన నేలపైనే నిలబడి ఉంటుంది. తరువాత నెమ్మదిగా ఒక ప్రశాంత విప్లవం వస్తుంది. దాని కొమ్మలపై అందాలు విరజిమ్మే పూలు వికసిస్తాయి. కొయ్య కొమ్మలన్నీ రంగురంగుల పూలలో దాక్కుంటాయి.

ఇలా ఎందుకు జరుగుతుందా? దీన్ని చూసిన మనిషి హృదయం దేవుని పట్ల కృతజ్ఞతాభావంతో నిండిపోవాలని! ఆధారాలు దైవస్తోత్రాన్ని ఆలాపించాలని!! "ప్రభూ! నేనూ ఒక కొయ్యనే. నువ్వు తలిస్తే నాపై కూడా పువ్వులను వికసింపజెయ్యి. నేనొక మోడువారిన జీవిని. నువ్వు కోరుకుంటే నా జీవితాన్ని చిగురింపజెయ్యి నేనొక అర్థరహితమయిన ఉనికిని. నువ్వు తలపోస్తే నా జీవితాన్ని అర్ధవంతంగా మలచు. నేను నరకపు అంచులపై నిలబడి ఉన్నాను. నువ్వు కోరితే నన్ను స్వర్గంలో ప్రవేశం కల్పించు. నేన్నీకు దూరంగా ఉన్నాను. నువ్వు తలిస్తే ముందుకు లంఘించి నన్ను నీ కారుణ్య ఒడిలోకి తీసుకో" అని మానవుడు వేడుకుంటాడేమోనని దేవుడు పలుపలు విధాలుగా తన నిదర్శనాలను ప్రస్ఫుటం చేస్తూ ఉంటాడు.

# దైవసామీప్యానికి మరోపేరే స్వర్గం

ఇహలోకంలో దైవాన్ని పొందినవాడే పరలోకంలో దేవుని స్వర్గాన్ని పొందగలడు. దైవాన్ని పొందినవాడి పరిస్థితి ఎలా ఉంటుందంటే; దేవుడు అగోచరంగా ఉన్నప్పటికీ ఆయన్ని అతను తన విశ్వాస నేత్రాలతో చూస్తాడు. తన హృదయ స్పందనల మధ్య దేవుడు తనతె ఊసులాడగా వింటాడు. దైవ గ్రంథాన్ని పారాయణం చేస్తే దాన్ని తనలో దాచుకున్నట్లే అనుభూతి చెందుతాడు. దాని ఒక్కొక్క వాక్యాన్ని తన హృదయాంతరాళాల్లో నుంచి వెలువడే ప్రకృతి నాదంగానే తలపోస్తాడు.

దైవాన్ని పొందినవాడెవడంటే; స్థబ్దత ఆవరించిన అతని ఆత్మ దైవ విశ్వాసంతో చైతన్యవంతం కాగలగాలి. దైవనామస్మరణ అతని హృదయానికి పట్టిన తుప్పును తొలగించాలి. దేవుడు అతనికి అనునిత్యం దీపంగా అలరారాలి. ఆ దీపపు వెలుగులో అతను నడుస్తుండాలి. దేవుని ఊసు ఎత్తగానే అతని హృదయం భయభక్తులతో జరదరించాలి. అతను కన్నీటి బిందువులతో తన ప్రభువుకు స్వాగతం చెప్పాలి. ఒక్కమాటలో అతని వ్యక్తిత్వం దైవం ఎదుట ప్రణమిల్లాలి.

దైవానికి దగ్గరైనవాడే స్వర్గానికి దాపులో ఉంటాడు. దైవసామీప్యానికి నాంది ప్రస్తుత ప్రపంచంలోనే జరిగిపోతుంది. పరలోకంలో అది పరిపూర్తినొందుతుంది. దైవ సామీప్యం కోసం తహతహలాడే మనిషి ఒకరోజు చూసిన యదార్ధాన్ని పరిపూర్ణ విశ్వాసంతో చూస్తున్నట్లే అనుభూతినొందుతాడు. సుదూరాన ఉన్న వస్తువుకు తాను అత్యంత సమీపంలోనే ఉన్నట్లు తలపోస్తాడు. తన ఎదుట తన మాటలకు అభ్యంతరం తెలిపే ప్రత్యర్థిలేనప్పటికీ ఎంతో జాగ్రత్తగా సంభాషిస్తాడు. అత్యంత శక్తిమంతమయిన ఉనికిపట్ల తనలో అందరికన్నా ఎక్కువగా ప్రేమైక భావాలను పొందుతుంటాడు. ఎవరి సహాయంతోనూ చూడలేనటువంటి ఒక వస్తువును అతను ఎవరి సహాయమూ పొందకుండానే దాని దగ్గరికి చేరుకున్నాడు.

# స్వర్గమే మహదానుగ్రహం

భూమ్యాకాశాలలో ఉన్న వస్తువులన్నీ దైవానికి ప్రణమిల్లుతున్నాయి. అయితే ఒక మనిషి దైవానికి ప్రణమిల్లుతూ తన తలను నేలకు ఆనిస్తే అది ఈ నిఖిలజగతిలో అన్నిటికన్నా గొప్ప విచిత్రం, విశేషం అవుతుంది. ఎందుకంటే ఇతరత్రా వస్తువులు గత్యంతరం లేక ప్రణమిల్లుతుండా మానవుడు సంకల్పశుద్ధితో దైవం ముందు తలవంచుతున్నాడు.

ఈ సృష్టిలో ఆజ్ఞాపాలన అనే విషయం ఉనికిలోకి వచ్చినది మానవుని ద్వారానే. దీనికన్నా గొప్ప విషయం మరొకటి లేదు. ఇదే మానవుని యొక్క అసలు విశిష్టత. మానవుడు ఎంత విలక్షణమయిన, అరుదయిన సృష్టి అంటే అతను ఈ విశ్వ వ్యవస్థలో శక్తిమంతుడయిన దేవుని ముందు తనను నిస్సహాయునిగా, ఆ శక్తుడుగా భావించుకుంటాడు. జగతి అనే పుటపై అతను "ఉంది" అనే దానికి ప్రతిగా "లేదు" అనే విషయం వ్రాస్తాడు. అతను దైవత్వపు అహం ముందు తనను అహంలేనివానిగా నిరూపించుకుంటాడు. అతను అన్నిరకాల స్వేచ్ఛాధికారాలను కలిగి ఉండి కూడా దైవం ఎదుట ఏ అధికారమూ లేని దీనుడుగా నిలబడతాడు. అతనికి నోరుండి కూడా దేవుని (ప్రసన్నత) కోసం నోటిని పూర్తిగా అదుపులో ఉంచుకుంటాడు – అసలు అతని నోట్లో నాలుకే లేదా అన్నట్లు గమ్మున ఉండిపోతాడు.

ఒక వ్యక్తి ఏకేశ్వరోపాసకుడు కావటమన్నది ఈ పుడమిపైని విశేషాలన్నిటిలోకీ గొప్ప విశేషం. దానికిగాను లభించే ప్రతిఫలం – బహుమానం – చాలా పెద్దదే అయి ఉంటుంది. దానిపేరే స్వర్గం. స్వర్గం ఒక మనిషి చేసే పనికి వెల ఎంతమాత్రం కాదు. అది పరమ ప్రభువు తరపున ప్రదానం చేయబడిన గొప్పకానుక. ఈ జగతిలో దైవానికి ఎవ్వరూ సమర్పించుకోలేని దాన్ని మనిషి సమర్పించుకున్నందుకుగాను దేవుడు సంతసించి ప్రసాదించిన మహత్పూర్వకమయిన బహుమానం అది. అందుకే ఆ బహుమానాన్ని దేవుడు ఇతరత్రా సృష్టితాలకు ప్రదానం చేయకుండా కేవలం మనిషికే ప్రదానం చేశాడు.

# దివ్యదృష్టి

దేవుడు సృష్టించిన వస్తువులు ఎంత ఆశ్చర్యకరమయినవంటే వాటిపై దృష్టిని సారించిన మనిషి సృష్టికర్త నిర్మాణ నైపుణ్యాన్ని గురించి ఆలోచిస్తూ తనను తాను మరిచిపోతాడు. సృష్టి ప్రక్రియలో అన్నివైపులా సృష్టికర్త ముఖారవిందం తొణకిసలాడుతోంది. అయితే మన చుట్టుపట్ల ఉన్న లోకాన్ని మనం చిన్నప్పటి నుంచి చూస్తూ చూస్తూ దానికి అలవాటు పడిపోతాం. దానికి మనం ఎంత సన్నిహితులమైపోతామంటే, అందులో మనకు విశిష్ఠతే గోచరించదు. నీరు, చెట్లుచేమలు, పక్షులు – ఒక్క మాటలో మన లోకంలో ఉన్నవన్నీ వింతైనవే. ప్రతివస్తువు సృష్టికర్తకు ప్రతిబింబమే. అయితే అలవాటు పడిపోయినందున మనం దాని వైశిష్ట్యాన్ని కానలేకపోతాము.

అయితే ఇదే మనిషికి పరీక్ష. సాధారణ వస్తువులలోనే అతను అసాధారణమయిన నిదర్శనాలను పసిగట్టవలసి ఉంది. మనిషే గనక ఈ ప్రపంచాన్ని పరిశీలనా దృష్టితో చూడసాగితే అన్నిచోట్లా దేవుగున్నాడన్న సంగతిని అతను తెలుసుకుంటాడు. అతను ఈ భూమిపై ఎక్కడున్నా దైవానికి పొరుగునే ఉన్నట్లు భావిస్తాడు. దేవుని ఎదుట ఉన్నట్లే ఉంటాడు.

ప్రస్తుత ప్రపంచంలో మానవుని అన్నింటికన్నా గొప్ప భాగ్యం ఏమిటంటే అతను దైవాన్ని చూడసాగటం, తన దగ్గర కూడా దేవుని ఉనికిని గ్రహించగలగటం. ఒకవేళ మనిషిలో గనక దివ్యదృష్టి సృజించబడితే సూర్యకిరణాలలో అతనికి దైవకాంతిమెరుస్తూ దర్శనమిస్తుంది. పచ్చని వృక్షాల రమణీయమయిన దృశ్యంలో సయితం అతను తొణకిసలాడే దైవరూపాన్ని కానగలుగుతాడు. చల్లని గాలుల స్పర్శలోనూ అతను దైవకటాక్షాన్ని పొందగలుగుతాడు. తన అరచేతులను, నుదుటిని నేలకు ఆనిస్తున్నప్పుడు తన సర్వస్వాన్ని దేవునికి పాదాక్రాంతం చేసున్న దివ్యానుభూతికి అతను లోనవుతాడు. దేవుడు అన్నిచోట్లా ఉన్నాడు. కాని దివ్యదృష్టి తనతో సృజించబడిన అదృష్టవంతుడు మాత్రమే దైవాన్ని చూడగలుగుతాడు.

# ఆరాధించేవారు

ఒక వ్యక్తి మరొకతన్ని ప్రేమిస్తుంటే, తాను ప్రేమించే వ్యక్తి జ్ఞప్తికి రాగానే అతని మనసు సంతోషంతో నిండిపోతుంది. దీనికి బదులు అతనికి ఆ వ్యక్తి పట్ల ఎలాంటి ఆసక్తి లేకపోతే అతనికోసం చింతించడు.

ఒక వ్యక్తి ప్రజల మధ్య సుహృద్భావపూరితమయిన విధానాన్ని అవలంభిస్తుండగా మరొకతను అడ్డగోలుగా వ్యవహరిస్తున్నాడు. ఒకతను వ్యవహారాలలో న్యాయబద్ధంగా మసలుకుంటుండగా మరొకతను అన్యాయానికి పాల్పడుతున్నాడు. ఒకతను వినమ్రతాభావంతో మనుగడ సాగిస్తుండగా వేరొకడు అహంకారంతో విర్రవీగుతున్నాడు. ఒకతను రాజీధోరణిని ప్రదర్శిస్తుండగా ఇంకొకడు మంకుతనం ప్రదర్శిస్తున్నాడు. అటువంటి పరిస్థితిలో వీరిరువురి ఆరాధన లేక దాస్యం ఒక్కటిగా పరిగణించబడటం అనేది అసంభవం. వారిలో మొదటి వ్యక్తి ఆరాధన మాత్రమే నిష్కల్మషమయినది, వినయపూర్వకమైనది. రెండవ వ్యక్తి సందర్భానుసారం తానెంత భయభక్తులు గల దాసుడుగా పోజుపెట్టి ఆరాధన చేసినా అతని ఆరాధన వినయపూర్వకం కానేలదు. వినయపూర్వకమయిన ఆరాధన అసలు వినయ వినమ్రతతో కూడిన జీవితం నుండే ఉద్భవిస్తుంది. జీవితంలో వినయవినమ్రతలను అలవరచు కోలేని వ్యక్తి ఎన్నటికీ వినయపూర్వకమయిన ఆరాధనను చెయ్యలేడు.

దైవారాధన చేసేవారు దేవుని స్వర్గాల్లోకి వెళతారు. అయితే ఆ ఆరాధన భాగ్యం అందరికీ లభించదు. ఆరాధన యొక్క నిర్ణీత వేళల్లోనే గాకుండా ఎల్లవేళలా దేవుని దాసునిగా ఉండగోరే వ్యక్తికే ఆ అదృష్టం వరిస్తుంది. అలాగాక కేవలం సమయానుకూలంగా ఆరాధనా భావం ప్రదర్శించేవారికి స్వర్గ కానుక లభించదు. స్వర్గం ఒక నిజస్థానం. అది నిజమై దైవదాసుల, దైవారాధకుల కోసం ప్రత్యేకంగా నిర్మించబడింది. ఉత్తుత్తి ఆరాధనలతో దైవం వద్దకు చేరినవారికి స్వర్గం ప్రాప్తమవదు.

# సంపూర్ణ ప్రపంచం

ఈ ప్రపంచం అత్యంత మనోజ్ఞమైనది. రసవంతమైనది. కాని ఇందలి రుచులు, స్వారస్యాలు క్షణభంగురమైనవే. ప్రపంచం చూసేవారికి ఎంతో రమణీయంగా కనిపిస్తుంది. అయితే దాన్ని చేసే కళ్లు చిరుకాలంలోనే కాంతిహీనమైపోతాయి. ప్రపంచంలో కీర్తిప్రతిష్ఠలను, సుఖసంతోషాలను ఆర్జించడమంటే మనిషికి ఎంతో ఇష్టం. అయితే ప్రాపంచిక గౌరవాన్ని, సుఖసంతోషాలను మనిషి పూర్తిగా ఆర్జించకముందే అతనిపై పతనశాసనం జారీ అయిపోతుంది. (వృద్ధాప్యపు ఛాయలు తొంగిచూస్తాయి. శక్తులు ఉడిగిపోతయి). ప్రపంచంలో మనిషి కోరుకునేదంతా ఉంది. కాని కోరుకున్నదల్లా పొందడం మనిషికి అసంభవం. అన్నీ సాధించిన వానిలాగా కనిపించే అదృష్టవంతుడు కూడా వాటిని అనుభవించలేడు. ప్రతి మనిషీ కొన్ని పరిధులు, పరిమితుల మధ్య ఇరుక్కొని ఉన్నాడు. అన్ని విషయాలలో సఫలీకృతుడైనప్పటికీ సంతోషాల వనం అతనికై చిగురించదు.

మానవుడు ఒక పరిపూర్ణమైన ఉనికేగాని అతని అలజడి ఏమిటంటే సంపూర్ణ ప్రపంచం అతనికి ప్రాప్తించదు. ఎలాంటి పరిమితులు, అడ్డంకులూ లేని మరొకలోకం అతనికి లభించనంతవరకూ మనిషి జీవితానికి అర్థమేలేదు.

దేవుడు ఆ సంపూర్ణలోకాన్ని స్వర్గం రూపంలో సృష్టించాడు. కాని ఈ లోకం ఎవరికీ దానంతట అదే లభించదు. దానికోసం తగిన వెల చెల్లించాలి. ఆ వెలే అసంపూర్ణమైన ప్రస్తుత ప్రపంచం. ఏ వ్యక్తయితే తన ప్రస్తుత ప్రపంచాన్ని రాబోయే ప్రపంచం కోస& త్యాగం చేస్తాడో అతనే స్వర్గలోకాన్ని పొందుతాడు. ఈ ప్రపంచాన్ని త్యాగం చేయని వ్యక్తి కూడా మరణానంతరం శాశ్వతమయిన పరలోకాన్ని చేరుకుంటాడు. గాని అతనికి స్వర్గసుఖాలు ప్రాప్తించవు. అతనైతే ఎల్లకాలం అసూయ, నిరాశనిండిన లోకంలోనే కాలం వెళ్లదీస్తూ ఉండవలసి వస్తుంది.

# చీకటి తరువాత వెలుగు

ప్రతి రేయి తరువాత తెల్లవారుతుంది. రేజీకటిలో దాగివున్న వస్తువులన్నీ పగటి వెలుగులో ప్రజల ముందు బహిర్గతమవుతాయి. ఇది, రేపటి గురించి ప్రజలకు ఇస్తున్న ఒక ఉదాహరణం.

పరలోకపు పొద్దు పొడవగానే, అది నేడు ప్రజల నిజరూపాలను దాచిపెట్టిన ముసుగులన్నింటినీ తొలచివేస్తుంది. ఆ సమయంలో ప్రతిమనిషీ తన నిజరూపంలో కనిపిస్తాడు. ఏ వ్యక్తి లోపలి నుండి పశుప్రకృతి కలిగి ఉండిపైకి మానవుడుగా నాటకమాడేవాడో ఆ క్షణంలో తేటతెల్లమైపోతుంది. మరే వ్యక్తి ప్రపంచంలో అందమైన పదజాలాల్లో తనను సత్యసంధుడుగా నిరూపించుకుంటూ ఉండేవాడో అతను అసత్యవాదిగా తేల్తాడు. ఇంకా, ఏ వ్యక్తి అనునిత్యం అల్లాహ్ పేరును అలసిపోకుండా స్మరించేవాడో అతను అల్లాహ్‌ను గాక ఇతర బూటకపు దైవాలను కూడా పూజించేవాడని ఆ రోజు స్పష్టమైపోతుంది – చెప్పవచ్చిందేంటంటే మనసుల్లో దురుద్దేశాలు పెట్టుకుని ప్రపంచాన్ని మోసగించే ప్రబుద్ధుల బంగారాలన్నీ ఆ వెలుగులో బయట పడిపోతాయి.

అదే సమయంలో దీనికి భిన్నంగా మరికొంతమంది ఉంటారు. వారి వాస్తవిక స్థితి ఆనాడు అందరి ముందూ విస్పష్టమవుతుంది. ఎంతో సామాన్యుడని తలపోసి ప్రజలను ఉపేక్షించిన ఒక వ్యక్తి ఆనాడు అసాధారణమయిన ప్రాముఖ్యతను సంతరించుకుని దైవసన్నిధిలో నిలబడి ఉంటాన్ని ప్రజలు ఆశ్చర్యంతో చూస్తారు. ఒక వ్యక్తికి ప్రపంచంలోని సదానాలలో గౌరవ స్థానం లభించేది కాదు, అతనిప్పుడు దైవదూతల అత్యున్నత సమావేధాలలో ఉదయం, సాయంత్రం హాయిగా గడుపుతుంటాడు. మరో వ్యక్తి ఎవరంటే, ప్రపంచంలో అతన్ని పెద్ద మనుషులు చీదరించుకున్నారు. ఆ వ్యక్తే ఇప్పుడు దైవ ప్రసన్నతా ధృవపత్రాన్ని పొంది ఆనందానుభూతికి లోనై ఉంటాడు. వేరొక వ్యక్తిని ప్రజలు ధర్మవివాహీనుడుగా చిత్రించి అతన్ని పరాభవపు పాతాళంలో పడేసారు. అయితే అతని పేరును దేవుడు సద్వర్తనుల జాబితాలో అందరికన్నా మొదట వ్రాసి ఉంచాడు.

# తయస్సు తొలగిపోతుంది

ఈ విశ్వం పరమార్థంతో కూడిన కర్మాగారం. అది తన స్వభావానికి విరుద్ధమయిన, తన సృష్టి పథకానికి అననుకూలమయిన ఏ విషయాన్ని సమ్మతించబోదు. అయితే ఈ విశ్వ వ్యవస్థలోని ఎంతో విలువైన భూభాగంలోనే మానవుడు అన్యాయాన్ని అక్రమాలను అలజడులను యధేచ్ఛగా కొనసాగిస్తున్నాడు. సత్యం పేరు చెబుతూ సత్యాన్నే వధిస్తున్నాడు. కాని ఈ విశ్వ వ్యవస్థ మాత్రం నిక్షేపంగా నిలబడి ఉంది. ధరిత్రిపై జరిగేదాన్నంతా అది చూస్తోంది. కాని దాన్ని గురించి పల్లెత్తు మాటకూడా పలకటం లేదు. అది సత్యాన్ని సత్యంగా ఖరారు చెయ్యటం లేదు. అసత్యాన్ని అసత్యమని కూడా ప్రకటించటం లేదు.

మరైతే ఈ విశ్వ వ్యవస్థలో వైరుధ్యం ఉందా? ఇదొక మూగ విశ్వమా? ఏ సృష్టి ప్రపంచం వద్దనైతే తియతియ్యని గానాలాలాపించే పక్షులు కోయిలలున్నాయో, దానివద్ద సత్యప్రకటన గావించే నోరు లేదా? దీనికి సమాధానం నిస్సందేహంగా "ఉండేది" అనే వస్తుంది. అయితే ప్రళయ దినం వరకు మారుమాట్టాడకుండా – మౌనంగా ఉండమని దేవుడు దాన్ని ఆజ్ఞాపించాడు. ఆనాడు శంఖం ఊదగానే నోళ్ళన్నింటికీ ఉన్న సీళ్ళు తెగిపోతాయి. ఆసమయంలో విశ్వ వ్యవస్థ అంతా ఒక పెద్ద రికార్డయిపోతుంది. ఆ తరువాత అది దైవసాక్షిగా అన్నీ ఏకరువు పెడుతుంది. సత్యం ధర్మం ప్రకారం చెప్పవలసినదంతా నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. ఆనాడు ప్రజలకు తెలిసిపోతుంది – ఏ నిఖిల జగతి వద్దనైతే రాయిని పగలుగా మార్చే సూర్యుడున్నాడో దాని వద్ద చీకటిలో దాని ఉన్న కర్మలను వెలుగులోకి తెచ్చే ఏర్పాటు కూడా ఉందని.

ఆనాడు తలబిరుసుతనం ప్రదర్శించిన దేవుని దాసులు శాశ్విత శిక్షను అనుభవించేందుకు నరకాగ్నికి ఆహుతి చేయబడతారు. దేవుని సద్వర్తనులైన దాసులు దైవకారుణ్య ఛాయలోకి – స్వర్గంలోకి – ప్రవేశింపబడతారు. అక్కడ వారు ఎల్లకాలం గౌరవప్రదమైన, విలాసవంతమైన జీవితం గడుపుతుంటారు.

# ఆశయాల లోకం

దేవుడు మానవుణ్ణి ఎలాంటి ప్రాణిగా పుట్టించాడంటే అందులో ఎన్నో ఆశలు, ఎన్నెన్నో ఆకాంక్షలు, అభిరుచులు అభిలాషలు నిబడీకృతమై ఉన్నాయి. ప్రపంచంలో ఈ అభిలాషల, ఆకాంక్షల పరిపూర్తికి దోహదపడే సాధన సంపత్తులు కూడా పుష్కలంగా ఉన్నాయి. అయితే మనిషి పొందగోరితే అవన్నీ తన సొంతం కాజాలవన్న సంగతి అతనికి బోధపడుతుంది. ఆశలపరిపూర్తిలో మనిషి ఒకసారి అతని వయస్సు అడ్డుపడితే మరో సందర్భంలో అతని నియమ నిబంధనలు అడ్డొస్తాయి. ఒక్కోసారి అతని సమర్ధత అతని కోర్కెల పరిపూర్తిలో అవరోధంగా నిలిస్తే ఒక్కోసారి ఏదయినా అవాంఛనీయ సంఘటన అతన్ని ఆశాసైదాన్ని కూల్చివేస్తుంది.

మనిషి అదృష్టం ఇంతేనా? అతను రకరకాల కోర్కెలతో పుడమిపై పాదంమోపి ఏ కోరికా సొంతం నెరవేరకుండానే నిరాశతో ప్రపంచాన్ని వదలిపోవలసిందేనా? లేదు. లేదు. దేవుడు స్వర్గం రూపేణా అతని ఆశలు ఆకాంక్షలు నెరవేరే శాశ్విత సామాగ్రిని సమకూర్చిపెట్టాడు. ఏ లోటూలేని మరో ప్రపంచంలో తను కన్నుతెరుస్తాడు. ప్రస్తుత ప్రపంచంలో మనిషి ఏ ఏ వస్తువును కోరుకుని కూడా పొందలేకపోయాడో దాన్నల్లా అక్కడ లెక్కలేనంత పరిమాణంలో పొందుతాడు.

మరణానంతరం ఈ స్వర్గసుఖం ఏ భాగ్యవంతులకు లభిస్తుంది? మరణానికి ముందు స్వర్గప్రవేశానికి యోగ్యులుగా జీవించినవారికి, ఉన్నత నీతినడవడికలను అలవరచుకున్న వారికి మాత్రమే ఆ భాగ్యం ప్రాప్తిస్తుంది. ఇహలోకంలో అందుకోలేకపోయిన ఆశల జీవితాన్ని మనిషి పరలోకంలో అందుకుంటాడు. అయితే ఇహలోకంలో దాని మూల్యం చెల్లించిన వారికే అది దక్కుతుంది.

# పోగొట్టుకున్నవాడు పొందకపోడు

ఆనందదాయకమయిన జీవితం గడపాలన్నదే మానవుని మహాకల. ప్రతి మనిషీ ఈ ఆశతోనే వస్తాడు. అయితే ప్రతి మనిషీ ఈ ఆశ తీరకముందే ఒక్కడ నుంచి సెలవుతీసుకుంటాడు. ఈ వైఫల్యానికి కారణమేమంటే, ప్రజలందరూ తమ కలల పంట ఇక్కడే, ఈ ప్రపంచంలోనే పండాలని ఆశిస్తారు. అయితే ప్రస్తుత ప్రపంచం కలలపంటకు సరిపోదు.

మనం మన జీవితాన్ని విజయపథంలో నడిపిస్తూనే ఉంటాం. అంతలోనే మృత్యువు మనల్ని కబళిస్తుంది. మనం యాంత్రికమయిన ప్రగతులెన్నింటినో సాధిస్తుంటాం. కాని కొంగ్రొత్త సమస్యలనేకం ఉత్పన్నమై మన ప్రగతిని వెక్కిరిస్తూ ఉంటాయి. మనకు ఇష్టమయిన రీతిలో ఇల్లు కట్టుకుంటాం. కాని పరుల అసూయాగ్నికి, ఈర్ష్యా ద్వేషాలకు గురై సంతోషాలన్నీ పటాపంచలైపోతాయి. మన ఆశాసౌధం మన కళ్లముందే కూలిపోతుండగా చూసుకుని మనం వెళ్ళిపోతాం.

మనిషి ఆశలు ఆకాంక్షలు సమంజసమైనవే. కాని అవి ఫలించేది ఇక్కడ కాదు – మరణానంతరం వచ్చే ప్రపంచంలోనే ఈ విశ్వాసమే మన జీవితాలకు సార్ధకతనిస్తుంది. ఈ విశ్వాసం ఉన్నవారు ఈ ప్రపంచాన్ని సాధనాలయంగా, సమరక్షేత్రంగా భావిస్తారు. దాని ప్రతిఫలాన్ని మరో ప్రపంచంలో అనుభవిస్తారు. మూన్నాళ్ల ఈ ప్రపంచమే గమ్యం అనుకున్న వారికి నిరాశ తప్ప మరేదీ మిగలదు. కాగా, పరలోకాన్ని గమ్యస్థానంగా భావించినవాడి ఎదుట శాశ్వత సుఖాల ప్రధాన ద్వారా తెరచుకుని ఉంటుంది.

పోగొట్టుకోవటం తప్ప నోచుకునేదేదీ లేని ప్రపంచంలో పోగొట్టుకోవటంలోనే “పొందే” రహస్యాన్ని తెలిపే సిద్ధాంతమే సరైంది కాగలదు.

# తస్మాత్ జాగ్రత్త

మనిషి అష్టకష్టాలు పడ్డాక ఆర్థికంగా నిలదొక్కుకుంటాడు. ఆశల ఆరాటాన్ని మనసైన ఇల్లురూపంలో చూసుకుని మురిసిపోతాడు. తన విజయాలకు చిహ్నంగా తనదైన ప్రమాణనికషాన్ని ప్రదర్శించబోతాడు. తీరాచూస్తే, మృత్యువు దాపురిస్తుంది. ఇప్పుడు అతను ఇంట్లో కాదు, సమాధిలో పండుకోవలసి వచ్చింది. నున్నని అతని దేహం మట్టికి, పురుగులకు ఆహారమైపోయింది. అతను కష్టపడి చెమటోడ్చి సాధించినదంతా అతన్నుండి వేరైపోయింది – అతనితో అసలు సంబంధమేలేనట్లు!

మేడలు మిద్దెల కలలుగన్నవాడు మట్టిలో చేరటం తప్ప గత్యంతరం లేని పరిస్థితి ఏర్పడింది. సమాధి దశ నుండి అతను హష్ర్‌మైదానానికి చేరుకుంటాడు. ఈ 'మరోప్రపంచం' అతని కలలుగన్న ప్రపంచానికి పూర్తిగా భిన్నం. అక్కడ అతని దారిద్ర్యం దురదవస్థ గురించి ఏం చెప్పమంటారు. అతని వద్ద శరీరాన్ని దాచుకోవటానికి గుడ్డకూడా ఉండదు. అతని సంపాదనంతా అతన్నుండి వేరైపోతుంది. అతని సావాసులు అతనికి కనబడకుండా పోతారు. అతని బాహుబలం అతన్ని వదలిపోతుంది. ఏ ఏ వస్తువులను చూసుకుని అతను ప్రపంచంలో అహంకారం ప్రదర్శించేవాడో ఆ వస్తువులేవీ అతనికి ఆసరా ఇవ్వలేవు.

ఆహ్! గమ్యం దరిదాపులకు చేరగానే ప్రమాదం వాతనపడిన ఆ ప్రయాణం ఎవత విచిత్రమైనది!

గమ్యం వైపుకు సాగిపోతున్నానని భావించి ముందుకు సాగిపోతూ, తీరా గమ్యం చేరుకున్నాక తాను దారితప్పానని తెలుసుకున్న బాటసారి కూడా ఎంత విచిత్రమైనవాడు!!

# విశ్వజనీన ధర్మం

దైవ విధేయతే జగత్ ధర్మం. జగతిలోని ప్రతిదీ దేవుడు నిర్ణయించిన నియమానుసారం నడుచుకుంటున్నది. వృక్షం నిటారుగా నిలబడి ఉంటుంది. కాని అది తననీడను భూమిపై పరుస్తుంది (పాన్పులాగా). గాలులు వీస్తుంటాయి కాని అవి ఎవరినీ ఢీకొనవు. సూర్యుని వెలుతురు విరజిమ్ముతుంది. కాని అది చిన్నాపెద్ద వ్యత్యాసాన్ని పాటించదు. మేఘమాలలు వర్షం కురిపిస్తాయి. అయితే అవితరతమ భేదం కనబరచవు. పక్షులు, చీమలు తమతమ ఆహారం అన్వేషించుకుంటాయి. కాని అవి ఒండొకరి వాటాను కబళించవు.

ఇదీ ప్రకృతి ధర్మం. మానవుడు కూడా ఈ ధర్మాన్నే అనుసరించాలి. దేవుని ప్రియతమమైన దాసులెవరంటే; వారు ప్రపంచంలో చెట్టునీడ మాదిరిగా వినమ్రులై ఉంటారు. ఇతరుల మధ్య నుండి సాగిపోతే, కోమలమైన గాలితెంపరలవలెనే సాగిపోతారు. వారి దయాదాక్షిణ్యాలు వర్షం మాదిరిగా అందరిపట్లా ఒకేవిధంగా ఉంటాయి. నదీజలాలు అందరి దాహాన్ని తీర్చినట్లే వారి ప్రవర్తన అందరికీ మేలు కలిగిస్తుంది. సూర్యుని వెలుతురు ఎల్లెడలా సోకుతున్నట్లే తమ జీవితం ఎల్లరికీ వెలుగుచూపేలా మసలుకుంటారు. తమ వ్యవహారాల వల్ల, ప్రవర్తన వల్ల ఎవరికీ ఎటువంటి హాని కలుగకుండా జాగ్రత్త వహిస్తారు. ఇన్ని సుగుణాలు ఉన్నవారే దేవునికి ఇష్టమయిన దాసులు.

ఇలాంటి పవిత్రాత్మల నివాసస్థలమే స్వర్గం. స్వర్గం ఎలాంటి చోటంటే, అక్కడ మనిషి ప్రక్కవానితో మసలుకుంటున్నప్పుడు పువ్వులపరిమళంలా ఆనందాన్ని ఆస్వాదిస్తాడు. పక్షుల కిలకిలరావాల వంటి తియ్యని గేయాలు వింటాడు. అక్కడ ఒకరు ఇంకొకరిని కలుసుకోవటం లేక చల్లని పిల్ల గాలులు స్పర్శించినట్లే ఉంటుంది. ఎంత అద్భుతమైనది స్వర్గం! ఎంత చక్కనివాడు స్వర్గంలోని సహవాసి.

# ఇస్లామీయ జీవితం

పచ్చని ఒక వృక్షం ఉనికిలోకి రావటం ఎటువంటిదో ఇస్లామీయ జీవితం ఉనికిలోకి రావటం కూడా అటువంటిదే. ఒక పచ్చని చెట్టు నేలపై నిలబడిందంటే అది తనను తాను భూమ్యాకాశాల వ్యవస్థతో సమన్వయం చేసుకున్నప్పుడే అలా నిలబడటం సాధ్యమయింది. అదేవిధంగా మనిషి దేవుని సమస్త సృష్టితో సమరసం చెందినప్పుడే అతను ఇస్లామీయ మనిషి అవుతాడు.

ఇస్లామీయ జీవితం అన్నది మాంత్రిక సాధనలతోనో లేక విప్లవ నినాదాలతోనో ఉనికిలోకి రాదు. దైవానికి ఇష్టమైనవాడుగా రూపొందినప్పుడే ఏ మనిషైనా ముస్లిం లేక మోమిన్ అవుతాడు. దేవుడు ఏ విధంగానైతే భౌతికంగా వృక్షజాలానికై విస్తృత అందాలను అందించాడో అదేవిధంగా ఆయన మనిషిపై ఆధ్యాత్మికంగా తన కారుణ్య జల్లును కురిపిస్తున్నాడు. పదార్థంతో సంపర్కం చెందటం ద్వారా వృక్షం ఉనికిలోకి వస్తుంది. అలాగే దివ్యతేజస్సుతో నిండిన కడలిలో స్నానమాడటం వల్ల ఇస్లామీయ జీవితం ఉనికిలోకి వస్తుంది. వృక్షమయినా, మానవుడైనా ఇద్దరూ ఒక విశాలమైన ఆహార వ్యవస్థతో సమన్వయం ఏర్పరచుకుని వృద్ధీ వికాసమొందుతారు. ఇస్లామీయ మనిషి కూడా ఒక వృక్షం వంటి సంఘటనే. వ్యత్యాసమల్లా ఒక్కటే వృక్షం ప్రకృతి ఒత్తిడి ద్వారా ఉనికి వస్తుంది. మనిషి మాత్రం తన స్వతంత్ర ఆచరణ ద్వారా ఉనికిలోకి వస్తాడు.

ఏ వ్యక్తయితే నేడు దైవఉపాధిపై జీవికసాగిస్తున్నాడో అతను పరలోకంలో కళకళలాడుతూ, ఆరోగ్యవంతమైన స్థితిలో లేస్తాడు. మరెవరయితే అల్లాహ్ అనుగ్రహానికి నోచుకోలేకపోయాడో అతను అత్యంత దురవస్థలో అంటే నేడు ప్రపంచంలో తిండిలేక జీవిస్తున్న దరిద్రునివలె లేపబడతాడు. నేడు వారిక్కడ ఎంత అందమైనవాళ్ళుగా వర్ధిల్లుతున్నప్పటికీ అక్కడ మాత్రం అందవికారంగా మారిపోతారు.

# విశ్వాసి దేవుని కర్మాగారం లాంటివాడు

ప్రతి మనిషీ ఒక పరిశ్రమవంటివాడు. ఒక వ్యక్తి ఉన్నాడు. అతని పరిశ్రమ కేవలం విషాన్ని, నిప్పులను మాత్రమే కక్కుతూ ఉంటుంది. అతనికి అవకాశం దొరికిందే తడవుగా తన పెత్తనపు ధ్వజమెత్తాడు. తన వద్దకు ఐశ్వర్యం రాగానే జల్సారాయుడిలా ఖర్చుపెట్టాడు. పరులపై పెత్తనం చెలాయించే అవకాశం లభించగానే వినాశకర కుట్రలుపన్నాడు. తనతో విభేదించిన వారందరికీ తన చేదు మాటల, పైశాచిక చేష్టల తడాకా చూపించాడు.

ఇటువంటి వ్యక్తి తనలో నరకపు ఇండస్ట్రీని నెలకొల్పాడన్న మాట. అందులోకి వెళ్లిన ప్రతిదీ విషం, అగ్ని, దుర్గంధంగా మారి బయటకు వస్తుంది. అతను చేసిన ఈ విషపూరితమైన ఉత్పత్తులు మరణానందరం అతన్ని చుట్టుముడతాయి. తాను నిర్మించుకున్న నరకవలయంలో తానే చిక్కుకున్నానన్న సంగతిని ఆనాడు అతను తెలుసుకుంటాడు.

మరో మనిషి ఉన్నాడు. అతనెలాంటివాడంటే, దేవుడు తనకు అధికారమిస్తే వినయ వినమ్రతల రూపంలో అతను స్పందించాడు. అత్యంత దీనునిగా, అశక్తునిగా భావించి ఆత్మపరిశీలన చేసుకున్నాడు. తన వద్దకు ఐశ్వర్యం వస్తే దైవమార్గంలో ఖర్చుపెట్టాలని తహతహలాడాడు. తనను గొప్పవాడుగా, ప్రముఖుడుగా నిరూపించుకునే అవకాశం అతనిచేజిక్కింది. కాని అతను మాత్రం దేవునికోసం తనను అణచిపెట్టుకున్నాడు. ప్రజలపై తనకు అధికారం చెలాయించే అవకాశం లభిస్తే వారియెడల న్యాయశీలునిగా, శ్రేయోభిలాషిగా మసలుకున్నాడు.

ఈ వ్యక్తి తనలో దేవుని పరిశ్రమను నెలకొల్పాడన్నమాట. అందులో వేయబడిన ప్రతి వస్తువూ దైవత్వపు గుణాన్ని సంతరించుకుని బయటకు వచ్చింది. ప్రస్తుత ప్రపంచంలో అతను పూలను పండించాడు. పరిమళాన్ని పంచిపెట్టాడు. (కాబట్టి) అతను పరలోకంలో శాశ్వతంగా పూలు, పరిమళాల వనాల్లో ఉంటాడు.

# కనీసం తప్పును ఒప్పుకుంటే...

ఈ మాన్ (విశ్వాసం) అనేది మనిషి భావాలు భావనలలో అంతర్లీనమై పోవాలి. అది అతని మనోమస్తిష్కాలను అల్లుకుపోవాలి. అతని ఆలోచనలు, అభిరుచులు, అతని నమ్మకాలు, అతని అభిలాషలు, అతని విశ్వాసనీయత, అతని భయభక్తులు, అతని ప్రేమానురాగాలు – అన్నీ అతనిలోని ఈమాన్ (విశ్వాసం)కు లోబడి ఉండాలి. అటువంటి విశ్వాసమే ఉన్నత శ్రేణికి చెందినదవుతుంది. అటువంటి ప్రజలు ఈ ప్రపంచంలోనే దేవుని శరణులోకి వచ్చేస్తారు. ప్రపంచంలోనే దైవశరణం జొచ్చిన వ్యక్తి పరలోకంలో దైవకారుణ్యానికి దూరమవుతాడని ఎవరూ ఊహించరు కూడా.

ఇతర విశ్వాసులెవరంటే; వారి వెంట సత్కర్మలతో పాటు దుష్కర్మలు కూడా ఉంటాయి. అయితే వారు తమ వల్ల జరిగిన అపరాధాలను ఒప్పుకున్నారు. అటువంటి వారిని అల్లాహ్ మన్నిస్తాడని ఆశించవచ్చు. ఎందుకంటే ఆయన ఎక్కువగా మన్నించే వాడు. మన్నించటం అంటే ఆయనకు ఎంతో ఇష్టం.

దృఢమైన విశ్వాసం గలవాడెవడంటే, అతని దృష్టిలో విశ్వాసం మరియు ఆచరణ – రెండూ ఒక్కటైపోతాయి. కాని విశ్వాసం బలహీనంగా ఉన్నవారు విశ్వాసం – ఆచరణల మధ్య అంతగా సమతూకం పాటించలేరు. అయినా వారు సైతం దైవకారుణ్యంలో భాగం పొందుతారు. అయితే ఒక షరతు – వారు పెంకితనం ప్రదర్శించకుండా జరిగిన పొరబాట్లపై సిగ్గుతో కుమిలిపోవాలి. సాకుల ఆసరా వెతక్కుండా తప్పును ఒప్పేసుకోవాలి. అర్థంలేని వాదనలకు దిగకుండా తప్పును మౌనంగా అంగీకరించాలి. లోపాలను ఎత్తిచూపినప్పుడు ఎదురుతిరగకుండా తలవంచి విమర్శలను ఆహ్వానించాలి. వారు ఒకవేళ ప్రభువుకు కానుకలు సమర్పించకుండా ఉంటే కనీసం తమ దీనావస్థకు చిహ్నంగా అశ్రుబిందువులైనా సమర్పించుకోవాలి. కనీసం ఈ ఆఖరి పనయినా చేయలేనివారిని దేవుడు క్షమిస్తాడా? దేని ఆధారంగా క్షమిస్తాడు?

# సహనం

తన ఇష్టాన్ని దేవుని ఇష్టం కొరకు అర్పించటం, తన మాటకు బదులు సత్యబద్ధమైన మాటకు ప్రాముఖ్యతనివ్వటం, ప్రాపంచిక గౌరవ ప్రతిష్ఠల స్థానే పారలౌకిక గౌరవానికి ప్రాధాన్యతనివ్వటం, ప్రజల తరపు నుంచి ఎంతకటువైన వైఖరి ఎదురయినా తన వైపు నుంచి ఎలాంటి ప్రతీకారభావం ప్రదర్శించకుండా ఊరుకోవటం – ఇదే సహనానికి మారుపేరు. ఇటువంటి సహనంతో మెలిగే వారే దేవునికి ఇష్టమైనవారు. సహనమార్గం ఎంతో క్లిష్టమైనదనటంలో సందేహం లేదు. అయితే ఈ మార్గమే స్వర్గానికి గొనిపోతుందనటంలో కూడా ఎలాంటి సందేహం లేదు. సహనం వహించిన వారినే స్వర్గం వరిస్తుంది. సహనం వహించేవాడు దైవ ప్రసన్నతకోసం ఏ త్యాగానికయినా సిద్ధమవుతాడు.

పరీక్షా నిలయమైన ఈ ప్రపంచంలో రకు మాటలను విని సహించటం, అవాంఛనీయ సంఘటనలను ఎదుర్కోవటం తప్ప గత్యంతరం లేదు. స్వర్గపు బాటసారి కావాలని నిశ్చయించుకున్న వ్యక్తి తానెన్నుకున్న బాటలో ప్రజల కరకుమాటల్ని వినవలసి ఉంటుందని తెలుసుకోవాలి. బహుదూరపు ఈ బాటలో ఎన్నో కష్టాల్ని ఓర్పుతో సహించవలసి ఉంటుందన్న విషయాన్ని కూడా అతను తెలుసుకోవాలి. ఈ బాటలో వ్యతిరేకుల తరపు నుంచి నానా రకాల అవహేళనలు ఎదురవుతాయి. అపనిందలు వచ్చిపడతాయి. ఇలాంటి సందర్భాలతో సన్మార్గపు బాటసారి గనక సహనం కోల్పోయి రెచ్చిపోతే మార్గమధ్యంలోనే అతను తప్పటడుగు వేసిన వాడవుతాడు. గమ్యస్థానమైన స్వర్గాన్ని చేరుకోలేకపోతాడు.

స్వర్గపు ప్రయాణమంతా సహనయానమే. సహనం పాటించిన వాడే స్వర్గాన్ని చేరుకుంటాడు. కరకు ప్రవర్తనను సహించిన వాడే దేవుని ఆ అపురూప కానుకకు నోచుకుంటాడు. భావావేశాలకు గురవకుండా, తనకు తగిలే ప్రతి గాయాన్ని గుండెల్లో దాచిపెట్టుకున్నవాడే స్వర్గసుఖాలను అందుకుంటాడు.

# దైవవృక్షం

వృక్షాన్ని చూడండి. ఒకప్పుడది ఎంతో చిన్న విత్తనమే. ఆ విత్తనం సారవంతమయిన నేలను, నీరును ఆమారంగా గ్రహించి కాండంగా మారింది. అలా అలా పెరిగి పెద్దదయింది. శాఖోపశాఖలుగా విస్తరించింది. ఇప్పుడది మొదలు, కొమ్మలు, రెమ్మలు, ఆకులు, పుష్పాలతో నవనవలాడుతూ ఈ సృష్టిలో తనకంటే అందమైనది లేనేలేదన్నట్లు నిలబడి ఉంది.

మానవుని ఉదాహరణ కూడా కొంతవరకు ఇటువంటిదే. అతను ఈ ప్రపంచంలో ఒక విత్తనం మాదిరిగా వేయబడ్డాడు. ఇక అతను తన స్వయం కృషితో వృక్షంగా తయారు కావలసి ఉంది. దేవుని ఈ సృష్టి వ్యవస్థలో అతని కోసం అసంఖ్యాకమయిన ఉపాధి అవకాశాలు కూడా పొందుపరచబడ్డాయి. అతను ఈ ప్రపంచం నుండి తనకు కావలసిన ఉపాధి (ఆహారసామాగ్రి)ని గ్రహిస్తూ తన కొరకు శాశ్వితమయిన మరో భవిష్యత్‌ను మరణానంతరం జీవితంలో స్వర్గం రూపంలో పచ్చని ఉద్యానవనాలతో స్వాగతం పలికే, ఎన్నటికీ తరగకుండా ఉండా భవిష్యత్‌ను – నిర్మించుకోగలడు.

దీనికి భిన్నంగా, ఎవరయితే ఈ అవకాశాల ద్వారా దైవానుగ్రహం పొందటంలో విఫలులయ్యారో వాడి దృష్టాంతం ఎటువంటిదంటే, ఒక విత్తనం రాతి బండపై పడిపోయింది. లేదా నిస్సారమయిన నేలలో పండింది. అటువంటి విత్తనం మొలకెత్తి నవనవలాడుతూ, సుడులు వేసుకుంటూ పెరగటమన్నది అసంభవం. ప్రస్తుత ప్రపంచంలో దొరికిన సదవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయిన వాని ఉదాహరణ దోషభూయిష్టమయిన విత్తనంలాంటిది. ఇలాంటి వ్యక్తి రాబోయే సుధీర్ఘజీవితంలో శాశ్వతంగా పరాభవాన్ని చవిచూస్తాడు. పరలోకంలో ఏ ఆనందమూ, మరే సౌఖ్యమూ లేని ముదనష్టపు జీవితాన్ని చవిచూస్తాడు.

స్వర్గానికి అర్హుడైన మనిషి ఉత్తమవృక్షాన్ని పోలినవాడు. అది ప్రపంచంలో శాఖోపశాఖలుగా విస్తరించి పరిసరాలకు శోభనిస్తుంది. పరలోకంలోకి వెళ్ళినప్పుడు స్వర్గంలోని వృక్షాల్లో ఒకటిగా కలసిపోతుంది.

# స్వర్గలోకపు వారసత్వం

పుడమిపై మనిషికి స్వేచ్ఛ ఉన్న విషయం నిజమే. కాని అది శాశ్వతమయిన స్వేచ్ఛకాదు. ఇది తాత్కాలికమయినది మాత్రమే. అందునా అది ఒక నిర్ణీత లక్ష్యానుసారం కల్పించబడింది. ఈ స్వేచ్ఛ మనిషిని పరీక్షించే నిమిత్తమే ప్రసాదించబడినది. స్వేచ్ఛను పొంది కూడా ఈ జనుల్లో ఎవరు దాన్ని దుర్వినియోగం చేయకుండా వ్యవహరిస్తారో విశ్వప్రభువు చూడదలుస్తున్నాడు. దీని తరువాత దేవుడు సజ్జనులను కానుకలతో సత్కరిస్తాడు. స్వేచ్ఛను పొంది దాని కళంకం తెచ్చినవారిని పతనలోయలోకి నెట్టివేస్తాడు.

ఈ పరీక్షా గడువు ముగిసేవరకూ మాత్రమే ప్రస్తుత ప్రపంచ వ్యవస్థ ఉంటుంది. ఆ గడువు ముగియగానే భూమికి యజమాని అయిన దైవం ఇక్కడి వ్యవస్థనంతటినీ నేరుగా తనే స్వీకరిస్తాడు. మిగిలిన లోకాల యంత్రాంగాన్ని ఆయన ఎలా నిర్వహిస్తున్నాడో అలాగే భూవ్యవస్థను కూడా కైవసం చేసుకుంటాడు. అప్పుడు సజ్జనులు, దుర్జనులు వేరుపరచబడతారు. సజ్జనులకు ఎల్లకాలానికి గాను స్వర్గం లభిస్తుంది. దుష్టులు శాశ్విత ప్రాతిపదికపై నరకంలోకి త్రోసివేయబడతారు.

రాబోయే స్వర్గలోకపు పౌరులను ఎన్నుకునే చోటే ప్రస్తుత ప్రపంచం. వారి అర్హతలేమిటంటే, వారు స్వతంత్రులై ఉండి కూడా తమను దైవాజ్ఞా బద్ధులుగా మలచుకుంటారు. వారి ఎవరికీ లోబడి వ్యవహరించవలసిన అవసరం లేకపోయినప్పటికీ దైవేచ్ఛముందు తాము లొంగిపోయినట్లు మసలుకుంటారు. ఇలాంటివారే స్వర్గలోక నివాసులుగా దైవ సన్నిధిలో గుర్తింపు పొందుతారు. నేటి పరీక్షా గడువులో రకరకాల మనుషులు నేలపై నివసిస్తున్నారు. కాని పరీక్షా గడువు ముగిసిన తారువాత కేవలం సదాచారులు, సద్వర్తనులు మాత్రమే శోభాయమానమయిన లోకానికి వారసులవుతారు. మిగిలిన వారంతా నిర్దాక్షిణ్యంగా దూరంగా విసిరివేయబడతారు. ఇక వారు సతతం అసూయాలి&్నలో దహించుకుపోతూ, నిరాశా నిస్పృహలలో కొట్టుమిట్టాడుతూ ఉంటారు.

# శుభాత్మల ఎన్నిక

ప్రస్తుత పరీక్షా ప్రపంచంలో మానవాళి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను పుష్కలంగా పొంది ఉంది. అయితే మానవుడు తనకు లభించిన స్వాతంత్ర్యాన్ని తప్పుడు త్రోవల్లో వినియోగిస్తున్నాడు. దేవుని అవనిని అతను అన్యాయం అక్రమాలతో నింపేశాడు. మరి అటువంటప్పుడు ఇంత పెద్ద అన్యాయాన్ని దేవుడు ఎందుకు సహిస్తాడు? మానవతలో ఎవరు ఉత్తములో నిర్ణయించడానికే కదా! స్వర్గంలో నివసించడానికి అర్హత ఎవరు పొందుతారో చూడటానికే కదా! స్వేచ్ఛ స్వాతంత్ర్యాల వాతావరణంలోనే వాస్తవానికి మనిషి నిజ స్వరూపాన్ని తెలుసుకోవడానికి వీలవుతుంది. సంపూర్ణ స్వేచ్ఛాధికారం ఉండి కూడా దైవ ప్రసన్నత కోసం తమను అశరేకతలేగా భావించిన శుభాత్మలు వీరే అని పర్యవేక్షకులయిన దైవదూతలు దైవ సన్నిధిలో వారిని గురించి సాక్ష్యం ఇవ్వాలని దేవుడు ఇదంతా చేశాడు. ప్రపంచంలోని అసంఖ్యాకమయిన చెడులు యదార్థానికి ఒక అపూర్వమయిన మంచికి మూల్యం వంటివి. అదేమిటంటే; సువిశాలమయిన జనారణ్యం నుంచి మనో వాక్కాయ కర్మలచేత (సత్యం ప్రాతిపదికగా) దైవాజ్ఞకు బద్ధులై ఉండే ధన్యజీవులను ఏరితీయటం.

ఆ ధన్యజీవుల ప్రత్యేకత ఏమిటంటే, సత్యాన్ని తిరస్కరించే అవకాశం వారికి ఉండింది. కాని వారెవరు సత్యాన్ని ఎన్నడూ త్రోసిపుచ్చలేదు. తమ వ్యక్తిత్వాన్ని గర్వాన్ని చాటుకునే అవకాశాలు వారికెన్నో లభించాయి. కాని వారు మాత్రం వెనుక స్థానాల్లో కూర్చుంటూ దైవానికి అధ్యక్ష స్థానం ఇవ్వటానికే ఇష్టపడ్డారు. తమ నాయకత్వపు చిహ్నాలుగా గోపురాలను ప్రతిష్టించే అవకాశాలు వారికి పుష్కలంగా వచ్చాయి. కాని వారు మాత్రం ఆ గోపురాలను ఆంతర్యాల్లోనే నేల కూల్చేసి సత్యాన్ని ఉన్నత శిఖరాలపై అధిరోహించటంలోనే ఆనందం పొందారు. ఇటువంటి ధన్యజీవులను ఎన్నుకోవాలంటే మానవతకు అన్ని రకాల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను ప్రసాదించటం అవసరం. అటువంటి స్వేచ్ఛాయుత వాతావరణంలోనే ధర్మబద్ధమయిన జీవితం గడపటానికి ఎలాంటి త్యాగానికయినా సిద్ధమయ్యే వారెవరో తెలుసుకోవటానికి వీలవుతుంది.

# రెండురకాల జీవులు

మానవాళిలో రెండురకాల వారుంటారు. అపసత్యమయిన, అపరిశుభ్రమయిన భావాల మధ్య బ్రతికేవారు ఒకరకం. సవ్యమైన, పరిశుభ్రమయిన, పవిత్రమయిన భావాలతో ఊపిరిపీలుస్తూ ఉండే వారు రెండవరకం.

ఒకడెవడంటే విద్వేషం, వైరభావాలలో సతమతమవుతున్నాడు. వ్యక్తిత్వ ప్రదర్శన, స్వార్థ ప్రియత్వపు వాతావరణంలో గాలిపీలుస్తున్నాడు. అతని ఆత్మకు ఎటువంటి ఆహారం లభిస్తుందంటే అది అతన్ని ఎట్టి స్థితిలోనూ సత్యాన్ని స్వీకరించనివ్వదు. అతని మనోమస్తిష్కాలకు అహం, స్వీయారాధన, ప్రదర్శనాబుద్ధి మొదలగు వాటి నుండి శక్తి లభిస్తుంది. ఎదుటివాడిని బాధపెట్టి అతను ఆనందిస్తాడు. ఎదుటివాడి బలహీనతను ఉపయోగించుకుని, అతనిపై దాడిచేస్తాడు. అతన్ని దెబ్బతీస్తానని వికటాట్టహాసం చేస్తాడు. ఇలాంటివారంతా నరకానికి గొనిపోయే ఆహారంతో జీవిస్తున్నారని భావించాలి. మరనానంతర జీవితంలో వీరి నివసస్థలం కేవలం నరకమే అవుతుంది.

రెండవ వాడెవడంటే, అతను నిర్మలమయిన మనస్సుతో జీవిస్తున్నాడు. ఇతరుల శ్రేయో సాఫల్యాలను చూసి ఇతని మనసు ఆనందిస్తుంది. ఇతరులను లొంగదీసుకున్న సమయంలో కూడా వారిని దయతో విడిచిపెట్టేయటంలోనే సంతృప్తిని పొందుతాడు. ఇతరులయెడల ప్రేమ, శ్రేయోభిలాష వంటి ఉత్తమ భావాలతో ఇతని హృదయం నిండి ఉంటుంది. అణకువ, సంయమనం, నిగ్రహం లాంటి గుణాలే అతనికి రుచిస్తాయి. అతనెప్పుడూ దైవభావన, పరలోక చింతనతో కూడిన వాతావరణంలోనే ఊపిరిపీలుస్తుంటాడు. అభిప్రాయభేదం తలెత్తినప్పుడు తనను నిగ్రహించుకోవటంలోనే ప్రశాంతతను ఆస్వాదిస్తాడు. తనలోని లోపాన్ని ఎవరయినా ఎత్తిచూపినప్పుడు దాన్ని ఒప్పుకుని సరిదిద్దుకోవటంలోనే గుండెచలువను పొందుతాడు. ఎవరి అప్పగింతలయినా తన వద్దనున్నప్పుడు, దాన్ని దాని హక్కుదారులకు అందజేసేదాకా అతనికంటికి నిద్రపట్టదు – ఇటువంటి వారు మాత్రమే స్వర్గానికి గొనిపోయే శుభప్రదమయిన వాతావరణంలో జీవిస్తున్నారని భావించాలి. పరలోకంలో వారు నిత్యం శోభాయమానంగా ఉండే ఉద్యాన వనాల్లో వసింపజేయబడతారు.

# కృతజ్ఞతాభావం

మానవుడు అందినదాంతో సంతృప్తి చెందడు. అందని దానికోసం అర్రులు చాస్తాడు. ఈ కారణంగానే ప్రతి మనిషీ అసంతృప్తితో కూడిన జీవితం గడుపుతున్నాడు. ప్రతి వ్యక్తికీ దేవుడు ఏదో ఒక ప్రత్యేకతను వొసగాడు. కాని మానవుని పరిస్థితి ఎటువంటిదంటే అతను తనలో లేనిదాని గురించి ఎక్కువగా ఆలోచిస్తాడు. తన వద్ద ఉన్నది అల్పమైందని తలపోస్తాడు. ఇలాంటి వ్యక్తిలో దైవం పట్ల కృతజ్ఞతాభావం ఉండదు. తత్కారణంగా అతను, స్వర్గానికి అర్హుడు కావటానికి ఏ గొప్పగుణాన్ని అలవరచుకోవాలో దానికి నోచుకోకుండా పోతాడు.

దేవుడు సృష్టించిన ప్రస్తుత ప్రపంచంలో ఏ ఒక్కడూ సంపూర్ణంగా సుఖసౌఖ్యాలను పొందలేడు. చలిప్రదేశాలలో నివసించేవారి సమస్యలు ఒక రకమైతే, ఉష్ణోగ్రత అధికంగా ఉండే ప్రాంతాల ప్రజల సమస్యలు మరోరకం ఉంటాయి. లేనివారికే కాదు, ఉన్నవారికీ సమస్యలుంటాయి. బలహీనుడు ఒక విధమయిన ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉంటే బలవంతులు మరో విధమయిన ఇబ్బందులకు లోనవుతుంటారు. పరీక్షాహాలు అయిన ఈ ప్రపంచంలో ఏ మనిషీ సమస్యల చీకు చింతా లేకుండా నిశ్చింతగా లేడు. కాబట్టి మానవుడు తన ముందున్న సమస్యలను సహిస్తూనే తన జీవన యాత్రను కొనసాగించటం అలవాటుచేసుకోవాలి. సమస్యలకతీతమయిన జీవితం ఎలా లభ్యమవుతుందా అని ఆలోచించే బదులు దైవప్రసన్నతను చూరగొనటం ఎలా? అని మాత్రమే అతను యోచిస్తుండాలి. ఎందుకంటే చీకూ చింతా లేని జీవితం పరలోకానికి ముందు ఎలాగూ లభించదు.

పరలోకంలో – స్వర్గానికి యజమాని కాదలచిన వ్యక్తి తన ప్రభువుకు ఒక అపూర్వమయిన కానుకను సమర్పించుకోవటం అవసరం. ఆ కానుకపేరే కృతజ్ఞత. మానవుడు కష్టాలు, కడగండ్లకు అతీతంగా – ఉన్నతంగా – ఆలోచించే దృక్పథానికి అంకితం కానవతవరకూ అలనిలో కృతజ్ఞతా భావం సృజించబడదు. స్వర్గానికి మూల్యం వంటిది కృతజ్ఞత. ఆ మూల్యాన్ని చెల్లించినవారికే స్వర్గం దక్కుతుంది.

# రుజువర్తనులు

చాలా మంది ఎటువంటివారంటే, సర్వసాధారణ పరిస్థితుల్లో వారెంతో దైవభీతిపరులుగా, నిష్ఠ గలవారుగా కానవస్తారు. కాని ఏదయినా అసాధారణమయిన, విపత్కరమయిన పరిస్థితి ఎదురయితే మాత్రం వారు అకస్మాత్తుగా రంగు మార్చేస్తారు. రాగద్వేషాలు, పరువు ప్రతిష్ఠల సమస్య వారి ముందు ప్రధానంగా నిలుస్తుంది. అప్పుడు వారిలోని దైవపరాయణత, భయభక్తులు అన్నీ ఎక్కడో అణగారిపోతాయి. మామూలు పరిస్థితుల్లో ధర్మబద్ధమయిన జీవితం గడిపే ఈ ప్రబుద్ధులు అసాధారణ పరిస్థితుల్లో నెలకొనేసరికి అలగా జనానికి – తమకూ ఎలాంటి వ్యత్యాసమే లేదన్నట్లు మసలుతారు.

అయితే నిజమైన దైవభీతిపరులు కేవలం మామూలు పరిస్థితులలోనే కాకుండా అసాధారణమయిన పరిస్థితులలో కూడా అల్లాహ్‌కు భయపడతారు. ఒకరిపట్ల వారికి ఉన్న అనన్యమయిన ప్రేమమూలంగా హద్దుమీరవలసి వస్తే హద్దు మీరిపోరు. ఒకరి పట్ల ఉన్న ద్వేషం గనక వారిని అన్యాయం అధర్మం వైపుకు తీసుకుపోదలిస్తే తమ అడుగులకు వెంటనే బంధం వేసుకుంటారు. సత్యస్వీకారం విషయంలో తమ స్వంతపరువు ప్రతిష్ఠల సమస్య ఏర్పడితే, తమ స్వయంపై సత్యానికే ప్రాధాన్యత ఇస్తారు.

దైవ పరాయణుడు, నిజమైన విశ్వాసి తనలోని లోపాలన్నింటినీ గ్రహించి వాటిని సంస్కరించుకోవటానికి ప్రయత్నిస్తాడు. ఈ విధంగా అతను ఎప్పటికప్పుడు చేసుకునే ఆత్మపరిశీలన నైతికత యొక్క ఉన్నత స్థానాలపై అతన్ని నిలబెడుతుంది. తనను ఎప్పుడూ వాస్తవిక దృష్టితోనే చూసుకుంటాడు. దైవం తనను ఎలా చూస్తున్నాడో అలాగే అతను తనను చూసుకుంటూ ఉంటాడు.

ఇలాంటి సజ్జనులే తీర్పుదినం నాడు దైవ ప్రసన్నతను పొంది ఏ చీకూ చింతా లేని స్వర్గవనాల్లో చేర్చబడతారు.

# అడిగేవాడే పొందుతాడు

ప్రజల పరిస్థితి ఎటువంటిదంటే వారు స్వర్గం గురించి అదేపనిగా చెబుతుంటారు గాని వారు చేసే పనులు మాత్రం నరకప్రాయంగా ఉంటాయి. అంటే అటువంటి వారు అసలు దైవం నుండి స్వర్గాన్ని కోరనే లేదన్నమాట. నిజంగా వారు దైవాన్ని స్వర్గంకోసం అర్థించి ఉంటే, ప్రజలను నరకమార్గంలో పోతూ ఉండటం చూసి నిర్లిప్తంగా ఉండేవారే కాదు.

మీరు దైవాన్ని స్వర్గం కొరకు అర్థిస్తే ఆయన నరకం వ్వటమనేది అసంభవం. మీరు దైవస్మరణను కాంక్షిస్తే ఆయన మిమ్మల్ని అలసత్వానికి గురిచేయటం అన్నది జరగదు. మీరు ఆయన్ని పరలోక విజయం కోరుకుంటే ఆయన మిమ్మల్ని విషయలాలసలో పడేసి ఉంచటం అనేది జరగదు. మీరు చిత్తశుద్ధితో, ఆధ్యాత్మిక జీవితాన్ని ప్రసాదించమని దైవాన్ని అడగటమూను, ఆయన మిమ్మల్ని ధర్మరాహిత్యానికి గురిచేయటమా? అలా ముమ్మాటికీ జరగదు. మీరు సత్యామృతాన్ని ఆస్వాదించాలని అభిలషిస్తుండగా ఆయన మిమ్మల్ని వ్యక్తిపూజ యొక్క కుహారంలో బంధించటమన్నది ఎన్నటికీ జరగని పని. మీకు గనక మీరు కోరుకున్నది దొరకలేదంటే, దాని భావం మీరు చిత్తశుద్ధితో కోరుకోలేదు. కాబట్టి అది మీకు దొరకలేదు. అడిగినవాడు ఎప్పుడూ పొందకుండా పోడు. అడిగిన వాడ్ని ఇవ్వకుండా ఉండటం దైవాభిమతం కానేకాదు. తీర్పుదినం నాడు ఏ దాసుడైనా తన ముందు నిలబడి, 'దేవా! నేను నిన్ను స్వర్గం కోసం దరఖాస్తు చేసుకుంటే నరకం ఇచ్చావేమిటి?' అని నిందించే (దైవం మన్నించుగాక!) అవకాశం ఆయన ఎవరికీ రానివ్వడు. విశ్వ ప్రభువైతే ఉదయం సాయంత్రం తన ఖజానాలన్నింటితో పాటు మీ దగ్గరకు వచ్చి, "నన్ను అడిగే వారెవరో చెప్పండి, అనుగ్రహిస్తాను" అని అంటున్నాడు. కాని పుచ్చుకోవలసిన వారే విముఖతను ప్రదర్శిస్తుంటే ఇచ్చేవాడి తప్పేముంది?

# స్వర్గం పౌరులు

స్వర్గంలోకంలో ఎటుచూసినా దైవస్తోత్రమే జరుగుతూ ఉంటుంది. దేవుని గొప్పతనం, ఘనత మినహా మరెవరి పెద్దరికపు ఇష్టాగోష్టులు కూడా అక్కడ జరగవు. కాబట్టి, ప్రస్తుత ప్రపంచంలో దేవుని గొప్పతనాన్ని  గురించి కొనియాడుతూ ఉండే ధన్యజీవులే స్వర్గంలో ప్రవేశించే అర్హతను సంపాదిస్తారు. స్వర్గలోకంలో మాటలకు – చేతలకు మధ్య వైరుధ్యం ఉండదు. అక్కడ ఎవరూ ఎవరినీ మోసగించలేరు. అక్కడ ఎవరూ ఎవరినీ దోచుకోలేరు. దోచుకోజూడరు కూడా. ఎవరూ ఎవరికీ బాధకలిగించరు. కాబట్టి ప్రపంచంలో పౌరసత్వపు ఈ ఉన్నత ప్రమాణాలను పాటించిన వాడే స్వర్గలోక పౌరసత్వాన్ని పొందగలుగుతాడు. స్వర్గం పూర్తిక సకారాత్మక () కార్యకలాపాలలోకం. అందుచేత, నేడు ఇక్కడి ప్రంపంచంలో సకారాత్మక భావాలతో మెలిగే, నరకాత్మక () ఉద్దేశ్యాలకు లోనవకుండా ఉండేవారికే స్వర్గంలో ఉండేందుకు అనుమతి పత్రం లభిస్తుంది. స్వర్గలోకంలో మనిషికి పరులహానికరమయిన చేష్టల భయం ఉండదు. కాబట్టి ప్రపంచంలో తన మూలంగా ఎవరికీ ఎటువంటి హాని జరగలేదని రుజువు చేసుకున్నవాడే స్వర్గంలోని బస్తీలలో ఉ ండటానికి యోగ్యుడవుతాడు. స్వర్గంలోని వాతావరణం చెడులకు, నీతి బాహ్యతకు అతీతంగా – పరిశుద్ధంగా – ఉంటుంది. అందుచేత ఈ ప్రపంచంలో అన్నిరకాల వ్యర్థ ప్రలాపనలకు, అపసవ్యమయిన పనులకు, చెడు చేష్టలకు దూరంగా మసలుకున్నవారు మాత్రమే స్వర్గంలోని కాలనీలలో నివసించడానికి ఎన్నికవుతారు.

# దైవ దాస్యం : దాని స్థానం

సహనభావాన్ని, సంయమనాన్ని అలవరచుకున్న దాసుడు దైవసామీప్యం పొందుతాడు. ఎందుకంటే దేవుని దర్బారులో ఎవరికయినా అత్యంత సమీపస్థానం ప్రాప్తమయితే అది సహనానిదే అయి ఉంటుంది. వాస్తవమేమంటే సహనం గనక కృతకమైనది గాకుండా నిజమైనదైతే అది మనిషియెడల అత్యంత తియ్యని వస్తువవుతుంది. ఎందుకంటే విశ్వ ప్రభువుయొక్క ఈ ప్రపంచంలో తన నిజస్థాయిని గుర్తించేలా చేస్తుంది. అదే అతన్ని దైవసామీప్యానికి చేర్చటంలో దోహదకారి అవుతుంది.

దాస్యభావనను, దాని పరమార్థాన్ని గుర్తిచలేకపోయిన వ్యక్తికి అది అంతగా రుచించదు. ఎందుకంటే, విచక్షణా భావాలతో బ్రతికేవాడు సమత, సమానతా భావాలలోని మాధుర్యాన్ని ఎలా ఆస్వాదించగలడు? అహంభావానికి లోనైనవాడు, తానే గొప్పవాడినని భావించేవాడు దేవుని గొప్పతనాన్ని ఒప్పుకోవటంలో ఆనందం ఎలా పొందగలడు? ఇతరుల తప్పులను వేలెత్తిచూపుతూ ఆనందానుభూతి పొందేవాడు తనలోని లోపాన్ని గ్రహించి సంతోషిస్తాడా? తనను ఒక కొలమానంతో కొలచి ఇతరులకోసం మరోకొలమానం వాడేవాడు అందరినీ ఒకే కొలమానంతో కొలవటం గొప్పవిషయం అన్న సత్యాన్ని ఎలా గ్రహించగలడు?

అయితే –

స్వర్గవాసి కాబోయేవాని పరిస్థితి ఇందుకు భిన్నంగా – ఉన్నతంగా – ఉంటుంది. స్వర్గంకోసం చేసే సదా ఆచరణ (ఇబాదత్ (ఆరాధన) విషయంలోనయినా, ఇతర వ్యవహారాలలోనయినా అతనికి ఈ అసూయాద్వేషాలకు అతీతంగా – ఉన్నతంగా – ఆలోచించటం, తనతో విభేదించిన వారి పట్ల సయితం న్యాయంగా వ్యవహరించటం, ముఖస్తుతి బదులు సత్యం, సామర్థ్యాల ప్రాతిపదికపై మనిషి గౌరవించటం – ఇలాంటి ఉన్నత గుణాలు అతనికి ప్రీతికరం అవుతాయి. ఎట్టి పరిస్థితిలోనూ అతను వాటిని విడనాడడు.

# వృక్షంలో గుణపాఠం

వృక్షాన్ని చూడండి, దాని మొదలు ఎంతగట్టిగా, బలిష్టంగా ఉంటుంది! కాని ఆకులు, పువ్వులు, పండ్లు ఎంతో సున్నితంగా సుకుమారంగా ఉంటాయి. ఒక వ్యక్తి ఆకుల అందాన్ని, పువ్వులరంగులను, పండ్ల కోమలత్వాన్ని గురించి ఆలోచిస్తే, అతనికి బోధపడుతుంది – వృక్షం యొక్క ఈ మెత్తని, కోమలమయిన భాగాలు సుదృఢమయిన భాగాలకన్నా ఎక్కువగా ప్రకృతి శ్రద్ధాసక్తులకు అర్హమైనవని! సృష్టి యొక్క ఈ సుకుమారమయిన పండ్లు ఫలాదులను ఉనికిలోకి తీసుకురావటానికే చెట్టు యొక్క మోదలు, కొమ్మలు, రెమ్మలు మొదట ఉనికిలోకి వచ్చాయన్న సంగతి తెలిసివస్తుంది.

మానవుడి నుండి తనకు కావలసిందేమిటో తెలియచెప్పటానికి సృష్టికర్త వృక్షం ద్వారా ఈ సంకేతం ఇస్తున్నాడు. జీవితపు వృక్షాన్ని అందమయిన పువ్వుల దశకు చేర్చుడానికి మనిషి ఎంతగా సాధనచేయాలో దీని ద్వారా బోధపడుతుంది.

మానవుడు రాళ్లముందు మోకరిల్లుతాడు. సత్యాన్ని ఉపేక్షిస్తాడు. ప్రజలు బలమైన మొదళ్ల పట్ల తమ ఉత్తమ వ్యవహారణకు ప్రతీకగా నిలుస్తారు. అయితే దేవుడు వారి నుండి పువ్వులు ఫలాదుల ప్రాతిపదికపై ఉత్తమ వ్యవహరణ యొక్క నజరానాను కోరుతున్నాడు. ప్రజలు గొప్పవారిని స్వాగతించి తమ ఉత్తమ నడవడిని, మానవత్వాన్ని చాటుకుంటారు. అయితే ప్రపంచంలో ఉపేక్షించబడే, చిన్న చూపు చూడబడే వారిని ఎవరు గౌరవిస్తారో చూడాలని దేవుడు నిరీక్షిస్తున్నాడు. ప్రజలు డబ్బును ధారబోసి కీర్తిని సంపాదించే ప్రయత్నంలో మునిగి ఉన్నారు. అయితే జేబులు ఖాళీచేసి కూడా ప్రపంచంలో కీర్తిప్రతిష్ఠలను, బిరుదులను ఆశించకుండా ఉండేవారికి దేవుని వద్ద గౌరవస్థానం ప్రాప్తమవుతుంది.

# స్వర్గానికి వారసులు

దేవుని ఈ ప్రపంచంలో మోమిన్ (విశ్వాసి) సుదృఢమైన వృక్షం వంటివాడు. ఒక వ్యక్తి విశ్వాసి అయ్యాడంటే చాలు సమస్త జగతి అతనికి ఆహారం అందించటానికి సన్నద్ధమైపోతుంది. అతనొక మహావృక్షం లాగా ఎదగటం మొదలెడతాడు. నేలలో అతను తన వ్రేళ్లను విస్తరింపజేస్తాడు. ఆకాశం వరకూ దాని కొమ్మలు విస్తరిస్తాయి. అన్ని దశలలోనూ దైవ సహాయం అతనికి తోడుంటుంది. అతను అన్ని కాలాల్లోనూ చిగురిస్తూ ఉంటాడు. అతని విజయయాత్ర ప్రాపంచిక జీవితం మొదలుకుని పారలౌకిక జీవితం వరకు సాగిపోతుంది.

దీనికి భిన్నంగా అవిశ్వాసి దేవుని భూమిపై బలహీనమయిన వృక్షంలా ఉంటాడు. నిష్ప్రయోజనమయిన, నిష్ఫలమయిన మొక్కలా పైపైనే మొలుస్తాడు. అతనికి దైవసహాయం ఉండదు. అందుచేత అతనికి వ్రేళుల ప్రపంచంలోనూ పాతుకోలేవు. పరలోకంలోనూ ఆ వృక్షం ఫలాలను ఇవ్వదు. అతను ఇక్కడా పనికిరాడు. అక్కడా ఫలితాన్ని పొందడు.

అవిశ్వాసికి ప్రస్తుత ప్రపంచంలో దొరికే అవకాశాలన్నీ దైవశాసనం ప్రకారం, అతనికి వొసగబడిన గడువు ప్రకారం లభిస్తాయి. పరీక్షించే ఉద్దేశ్యంతో తాత్కాలికంగా ఈ నేలపై అతనికి మొలిచే, పెరిగే అవకాశం దొరుకుతుంది. అయితే పరీక్షా సమయం అయిపోగానే ఆ వృక్షాన్ని నేలనుండి పెకలించివేయటం జరుగుతుంది. ఆ తరువాత అతను నరకాగ్నిలో పడవేయబడతాడు. అందులో అతను ఎల్లకాలం కాలుతూ ఉంటాడు. అయితే మరనానికి ముందు సత్యవంతులుగా, నీతిమంతులుగా, నిజాయితీపరులుగా జీవించేవారిని దేవుని పైరుపచ్చని, సెలయేళ్ళు ప్రవహించే ఉద్యానవన వారసులుగా నిర్ణయించడం జరుగుతుంది.

# పరంలో జీవించేవారు

స్వర్గం తనను కోరుకునేవారినే వరిస్తుంది. స్వర్గాన్ని కోరుకునేవాని దృష్టిలో దాంతో సరితూగగల వస్తువు ఏదీ ఉండదు. ఏ వ్యక్తయితే నిజంగా స్వర్గాన్ని ఆశిస్తాడో అతని దృష్టికి ప్రపంచంలోని సమస్త వస్తువులు బహు అల్పంగా, స్వల్పంగా కనిపిస్తాయి. పారలౌకిక విషయాలకు అతను విశేషప్రాముఖ్యం ఇస్తాడు. అందుచేత అతని దృష్టిలో ప్రాపంచిక విషయాలకు ప్రాధాన్యమే ఉండదు.

ఎప్పుడయితే మనిషి మస్తిష్కం పరలోక చింతనలో లీనమై ప్రాపంచిక విషయాలనే మరచిపోసాగుతుందో –

ఎప్పుడయితే పరలోకభావన వల్ల కలిగిన దుఃఖం మూలంగా ప్రాపంచిక దుఃఖం అతనికి జ్ఞప్తికి రాకుండా పోయిందో –

ఎప్పుడయితే అతను రాన్ను శాశ్త సుఖదుఃఖాల గురించి విచార సముద్రంలో మునిగిపోయిన కారణంగా ప్రస్తుత సుఖదుఃఖాలు అతనికి అర్థరహితమైనవిగా కానవస్తాయో –

ఎప్పుడయితే అతను, రేపటి జీవితం గురించి యోచన చేస్తూ నేటి జీవితంలో అందరికీ వింత మనిషిగా కనిపిస్తాడో –

ఎప్పుడయితే అతను ఉన్నతమయిన యదార్థాలపై దృష్టిని నిలిపినందువల్ల లోకవాసుల మధ్య ఉండీ లేనట్లుగా కానవస్తాడో –

ఎప్పుడయితే అతను ప్రపంచంలోని ఏదయినా సుఖవిలాసాన్ని చూసినప్పుడు, ఇలాంటి హాయి పరలోకంలో ప్రాప్తమవుతుందో లేదనన్న ఆంతోళనతో ఏడ్చేస్తాడో –

ఎప్పుడయినా ఎవరయినా బాధపెట్టినప్పుడు "దేవా! ప్రపంచంలో ఈ చిన్నబాధనే ఓర్చుకోలేకపోతున్నాను. ఇక పరలోకంలో కలిగే బాధను ఎల్లా ఓర్చుకోగలను?" అని కుమిలిపోతాడో –

ఎప్పుడయితే అతనికి ప్రాపంచికమయిన రుచులు, విలాసాలు సహించవో మరియు ప్రపంచంలో ఎదురయ్యే కష్టనష్టాలు అతని దృష్టికి మామూలు విషయాలైపోతాయో –

అప్పుడే అతను పరలోకంగా నికార్సయిన విశ్వాసిగా రాణిస్తాడు. ఎవరెవరయితే ఇటువంటి భావనతో జీవిస్తారో ఆ శుభాత్మల కోసమే పరలోకంలో స్వర్గం యొక్క ద్వారాలు తెరవబడతాయి.

# స్వర్గానికి వారధి

స్వర్గీయ ఆచరణ ఏదంటే; అది మనిషిలో స్వర్గపు మొగ్గలను వికసించేటట్టు చేయాలి. మనిషి ఆ సదాచరణ చేస్తున్నప్పుడు అతని ఆంతర్యం దివ్యానుభూతికి లోనవ్వాలి. మనిషిపైకి ఎన్నో పనులు చేస్తున్నాడు గాని అతని మనసు ఎలాంటి తృప్తి, ప్రశాంతతను పొందటం లేదనుకోండి, అతని కార్యకలాపాలలో పసలేనట్లే లెక్క. మనిషి ఒకానొక పనిచేస్తున్నప్పుడు అతని మనసులో దానికి సంబంధించిన చైతన్యపు కణం కణకణలాడుతూ ఉండాలి. అతని ఆంతర్యంలో ఆవేదన ఆతృతల లావా పెల్లుబుకాలి. అతని ఆత్మలో దివ్యానుభూతితో కూడిన కదలిక సృజించబడాలి. ఏదో ఉన్నత వాస్తవాల కిటికీ తనకోసం తెరవబడిన భావన అతని అంతరంగానికి కలగాలి.

పరలోకపు కొలమానాలలో మీరేం చేస్తున్నారన్నది ముఖ్యం కాదు, మీరేమవుతున్నారు? అన్నది ప్రధానం. మీ కార్యకలాపాలు, వ్యాపకాలు ఎంతో పెరిగిపోయినా, ఇతరులకు చూపెట్టడానికి మీ వద్ద ఎన్నో ఘన కార్యాలున్నా ఒకవేళ మీ అంతరంగం గనక ఖాళీగా ఉంటే మీ వ్యాపకాలన్నీ నిష్ఫలం అయిపోతాయి. మీకు ప్రాప్తమయ్యేదేమీ ఉండదు. దీని దృష్టాంతం ఎటువంటిదంటే, గాలి ఉంది కాని ఆక్సిజన్ లభించటం లేదు. నీరు ఉంది కాని దాహం తీరటం లేదు. ఆహారం ఉంది గాని మనిషికి శక్తి, సంతృప్తి లభించటం లేదు. సూర్యుడు ఉన్నాడుగాని వెలుతురు సోకటం లేదు. ఇలాంటివి ఉండీ ఏమీ ప్రయోజనం లేనట్లే కదా!

స్వర్గానికి నోచుకోలేకపోయేవాడెవడంటే, అతను పరులకు హితబోధచేస్తారు గాని అతని మాటలకు స్వయంగా అతని హృదయమే స్పందించదు. అతను ఒక పనిచేస్తాడు గాని దాని స్పృహ అతని మనసునే తాకదు. దీనికి భిన్నంగా స్వర్గవాసి కాబోయే వ్యక్తి ఆచరణ అతని ఆత్మ వికాసానికి దోహదపడుతుంది. అతని అస్తిత్వానికి దివ్యనుభూతి లభిస్తుంటుంది. అతని బహిర్గతమయిన కార్యకలాపాలు ఆంతర్యంలో ప్రేరణనిస్తుంటాయి.

# స్వర్గం ఎవరి సొత్తు?

స్వర్గం ఎవరికీ చౌకధరలకు లభించదు. అద్దైతే నిజభావనలో దైవ విశ్వాసినని నిరేపించుకున్న ధన్యజీవికి మాత్రమే దక్కుతుంది. విశ్వాసి అంటే ఆషామాషీ విషయం కాదు. ప్రపంచ జీవితంలో కొన్ని మంత్రతంత్రాలను, చిట్కాలను నేర్చుకున్నంత మాత్రాన ఒక వ్యక్తి విశ్వాసి అయిపోలేదు. నిజమయిన విశ్వాసి అంటే అతని జీవితమంతా ఇస్లాం అయిపోవాలి. అతని అస్తిత్వం అంతా దైవధర్మంలో మలచబడాలి.

విశ్వాసి ఎవరంటే ఇస్లాం అతని గుండెల్లో భావనా పరమయిన తుఫానును చెలరేపాలి. తద్వారా అతను దైవానికి అత్యంత చేరువ కాగలగాలి. అతను ఏకాంతంలో ఉంటే దైవదూతలు అతని చుట్టూ చేరి ఉండాలి. అతనిలోని దైవభావన అతని పలుకుల్లో తొణకిసలాడుతూ అతను మాట్లాడుతుంటే దేవుడు అతని నోటికి లగాం వేసి ఉంచాడా అన్న అభిప్రాయం ఎదుటివారికి కలగాలి. అతని కాళ్లు చేతులకు దేవుడు బంధాలు వేసి ఉంచినట్లే ఉండాలి. అతని ఇస్లాం, అతన్ని హష్ర్ (ప్రళయం) రాకపూర్వమే హష్ర్, మైదానంలో నిలిపి ఉండేట్లు చేయాలి. అతనే నిజమయిన విశ్వాసి అన్నమాట.

యదార్థమేమంటే మరణించిన తరువాత అవిశ్వాసి (కాఫిర్) ఏ ఏ యాతనలను చవిచూస్తాడో వాటిని విశ్వాసి ఈ ప్రపంచంలోనే అధిగమిస్తాడు. దేవుడు తన అగోచరపు తెరను తొలగించి ముందుకు వచ్చినప్పుడు ప్రజలు ఏ విషయాలనయితే గ్రహిస్తారో, వాటని విశ్వాసి, దేవుడు అగోచరాల తెరలలో ఉండగానే గ్రహించేస్తాడు. ప్రళయదినం ఆసన్నం కాకముందే ప్రళయం విశ్వాసి పై నుంచి దాటిపోతుంది. అయితే అవిశ్వాసులు మాత్రం ప్రళయం నిజంగా వచ్చినప్పుడే కళ్లు తెరుస్తారు.

# ఎవరు స్వర్గవాసి?

స్వర్గవాసి ఎవరంటే స్వర్గానికి ముందే అతనిపై స్వర్గ ప్రయోగం జరిగిపోతుంది. స్వర్గంలో చోటు కల్పించే భావాలు, అనుభూతులను ఆ వ్యక్తి ప్రపంచంలోనే తిలకిస్తాడు. ఆ భావాలు, అనుభూతులకు లోనైనప్పుడు అతని రోమాలు నిక్కబొడుచుకుని ఉంటాయి. ఆత్మావలోకనం కోసం అవి అతన్ని పురికొలుపుతూ ఉంటాయి. గుండెల్ని తరిగేసే వచనాలు అతన్ని దైవ సన్నిధికి చేర్చి ఉంటాయి. అతను కపట్తవం, ప్రతీకార వాంఛలను తన అంతరంగంలో అణచివేసి మన్నింపుల వైఖరిని అవలంబించిన వాడై ఉంటాడు. తప్పు చేసి పశ్చాత్తాపం చెందిన దాసుడ్ని పరమప్రభువు దయతో మన్నించే దృశ్యాన్ని అతను లజ్జా పూరితమయిన కన్నీళ్ల పొరలలో నుంచి వీలుగా తిలకించి ఉంటాడు. శిక్షార్హుడైన ఒక వ్యక్తి తన అదుపులోకి వచ్చేసినప్పటికీ, దైవాన్ని తలచుకుని, ప్రళయదినం నాడు తాను కూడా ఈ శిక్షార్హుడైన వ్యక్తి మాదిరిగానే దైవ సమక్షంలో దీనుడై నిలవవలసి వస్తుందేమోనని ఆలోచించి, క్షమించి వదిలివేసి ఉంటాడు. భాప్రకటనా స్వాతంత్ర్యాన్ని పొంది ఉండి కూడా దైవం కోసం తన నోటిని అదుపులో ఉంచుకున్నవాడై ఉంటాడు. పరలోకంలో ప్రజలు దైవాన్ని ప్రత్యక్షంగా తిలకించినప్పుడు ఎలా మోకరిల్లుతారో అలా ఈ వ్యక్తి ప్రపంచంలోనే సత్యం ముందు మోకరిల్లి ఉంటాడు.

యదార్థమేమంటే విశ్వాసి (మోమిన్) స్వర్గం యొక్క పుష్పం. ప్రస్తుత ప్రపంచంలో చూస్తే రాబోయే ప్రపంచంలో వికసించబోయే మొగ్గగా ఉంటాడు. ఇతరులు మరనానంతరం ఏ ఏ పరీక్షలను సవాళ్లనూ ఎదుర్కొంటారో వాటిని విశ్వాసి ఈ ప్రపంచంలోనే ఎదుర్కొంటాడు. నిజానికి మనిషి దైనందిన జీవితంలో తారసపడే సంఘటనలలోనే అతని స్వర్గ నరకాలు దాగి ఉంటాయి. ఇట్టి పరిస్థితుల్లో ఒక మనిషి పైశాచికంగా వ్యవహరిస్తే అతను నరకాన్ని కొనుగోలు చేసినవాడవుతాడు. మరో మనిషి సౌశీల్యవంతుడుగా, సజ్జీలుడుగా రాణించి స్వర్గానికి అర్హుడవుతాడు.

# మూల్యం చెల్లించకపోతే?

మనిషి ఉనికి ఉంది చూశారు, అది స్వర్గానికి మూల్యం వంటిది. ఏ వ్యక్తయితే తన ఉనికిని దైవానుగ్రహంగా భావించి దాన్ని దైవానికి అర్పిస్తాడో అతను స్వర్గాన్ని పొందుతాడు. ఉనికి త్యాగం చేయనిదే స్వర్గం ప్రాప్తించటమన్నది అసంభవం.

ప్రతి మనిషి జీవితంలోనూ దైవధర్మం ఎప్పుడన్నా ఎదో ఒక విధమయిన త్యాగాన్ని అతన్నుండి కోరే క్షణం ఆసన్నమవుతుంది. అంటే; మనోవాంఛల త్యాగం, వ్యక్తిత్వపు త్యాగం, సిరిసంపదల త్యాగం, జీవితత్యాగం. ఇలాంటి సమయాలలో ఏ వ్యక్తయితే తాను నమ్మిన నిజధర్మం తన నుండి కోరుతున్న దాన్ని సంతోషంగా త్యాగం చేస్తాడో అతను దైవకానుకలకు అర్హుడైపోయాడు. మరే వ్యక్తయితే నీళ్లు నములుతూ వెనక్కి తగ్గిపోయాడో అతను ఎల్లకాలానికి గాను దైవానుగ్రహాలకు దూరమైపోయాడు.

స్వర్గం ఎంత విలువైనదంటే, మన వద్దనున్న ఏ వస్తువూ దానికి 'బదులు' కాజాలదు. అయితే కరుణామయుడైన అల్లాహ్ ఒక సామాన్యమయిన వస్తువును స్వర్గానికి మూల్యంగా నిర్ణయించేశాడు. అదే మనం చేసే 'త్యాగం' మనిషి – స్వర్గానికి మధ్య దూరం అతిస్వల్పం. అదేమంటే, దైవమార్గంలో మన మామూలు ప్రాణాన్ని అర్పించటం. అమూల్యమయిన, అనంతమయిన స్వర్గంకోసం అతిస్వల్పమయిన మన ఐశ్వర్యాన్ని అర్పించటం, దైవమార్గానికి ఎంతో చిన్నదయిన జీవితాన్ని అంకితం చేయటం. సత్యాన్ని సత్యంగా విశ్వసించి ప్రకటించటం కూడా త్యాగమే. తన శక్తియుక్తులను అల్లాహ్ కొరకు వినియోగించటం కూడా త్యాగమే. తన సమయాన్ని దైవమార్గంలో వెచ్చించటం కూడా త్యాగమే. తమ స్వభావానికి విరుద్ధంగా ఉన్న విషయాన్ని దైవ ప్రసన్నత కోసం సమించి ఊరుకోవటం కూడా త్యాగమే.

ఎంతో పెద్దదయిన స్వర్గంకోసం మనం చేసే త్యాగం ఎంతో చిన్నది. కాని మానవుడు ఈ స్వల్పమయిన మూల్యం ఇవ్వటానికి కూడా సంసిద్ధుడు కాడు. మానవుడు అతిస్వల్పమయిన జీవితాన్ని గడిపి, స్వర్గం కొరకు దైవానికి మూల్యం చెల్లించలేని దయనీయ స్థితిలోనే ఇక్కడి నుండి నిష్క్రమిస్తున్నాడు.

# సదాచరణకు సజీవ తార్కాణం

పరలోకంలో స్వర్గ సుఖాలు ఎవరికి ప్రాప్తిస్తాయంటే అతను ప్రపంచంలో చేసిన సదాచరణ అతనికి ఎంతో తృప్తిని కలిగించి ఉండాలి. ప్రపంచంలో తన కంటికి కానవచ్చే ఆశ్రయాలకన్నా కంటికి కానరాని దేవుడు ఆశ్రయాన్ని అతను అధికంగా నమ్ముకున్నవాడై ఉండాలి. ప్రాపంచిక వస్తువులకన్నా దైవ ప్రేమే అతనికి ఎక్కువ ప్రియతమై ఉండాలి. ప్రాపంచిక శక్తులభయం కన్నా దైవభయం అతని దృష్టిలో ప్రాధాన్యతను సంతరించుకోవాలి. దైవ ప్రవక్త చూపిన జీవన విధానం అతనికి అన్ని పరిస్థితుల్లోనూ ఇష్టమైనదై ఉండాలి. అతను ప్రాపంచిక పరమార్థాలపై పరలోక పరమార్థాలకే విశేష ప్రాముఖ్యం ఇచ్చునవాడై ఉండాలి. సత్యాన్ని ఉపేక్షించడం కన్నా సత్యాన్ని ఒప్పుకోవటమే అతని దృష్టిలో ప్రియతమం అయి ఉండాలి. నిశ్చింతగా ఉండి నవ్వుల పువ్వులు వెదజల్లడం కన్నా దైవసన్నిధిలోకి వచ్చి కన్నీరు కార్చటంలోనే ఆత్మతృప్తిని పొంది ఉండాలి. సత్యబద్ధమయిన మాటను ఒప్పుకోవటం అతని పరువు ప్రతిష్ఠల సమస్యగా తయారయినప్పటికీ, అతను తన పరువు ప్రతిష్ఠల కోసం ప్రాకులాడకుండా సత్యానికే పట్టం కట్టినవాడై ఉండాలి.

తనకు ఎవరిపైనయినా ఫిర్యాదు ఉంటే, అతనిపై ప్రతీకారం పెంచుకునే బదులు అతన్ని క్షమించి వదిలివేయడంలోనే గుండె చలువను అనుభవించిన వాడై ఉండాలి. ఇతరుల హక్కులను హరించివేయటం కన్నా ఎవరి హక్కులు వారికి న్యాయం ఇచ్చి వేయటంలోనే ఆనందం పొందినవాడై ఉండాలి. తన మనసులో అసూయ, కాపట్యం, ఈర్ష్య వంటి తుచ్ఛమయిన భావాలు ప్రజ్వరిల్లితే వాటిని బహిర్గతం చేసేబదులు వాటిని అణచివేయటానికే ఇష్టపడిన వాడై ఉండాలి. ఒకరి విషయంలో దురభిప్రాయాన్ని ఏర్పరచుకోవటం కన్నా సదభిప్రాయం కలిగి ఉండటానికి ఇష్టపడినవాడై ఉండాలి. ఇలాంటి వ్యక్తే స్వర్గలోక సుఖాలను జుర్రుకుంటాడు.

# స్వర్గపు బాటసారి

దాసుడు తన సర్వస్వాన్ని తనకోసం అర్పించాలని దేవుడు కోరుతున్నాడు. దానికి బదులుగా పరలోకంలో అతనికి స్వర్గం ప్రసాదిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు.

మనిషి తరచే తనను తాను రక్షించుకుంటూ ఉంటాడు. దానికి ప్రతిగా ఇబ్బందుల జాబితానే సమర్పించేస్తాడు. అయితే వాస్తవమేమంటే ఈ ఇబ్బందులే అతనికి మహదవకాశం వంటివి. వాటిని అతను కారణాలుగా పేర్కొనకుండా తన ప్రభువును సంతోషపెట్టగలడు. మనిషి ఏ సమస్యలు, మరే కారణాల ఆశారంగా ఇస్లాం వైపుకు పోవడానికి సంకోచిస్తాడో అవే నిజానికి అతని అభివృద్ధికి దోహదకారి అయ్యేవై ఉంటాయి. అవి ఉన్నది మానవుడు వాటిని చూచి వెనుకంజవేయడానికి కాదు, మానవుడు వాటిని ఎదుర్కొంటూనే ముందుకు సాగిపోతాడన్న ఉద్దేశ్యంతోనే దేవుడు వాటిని ఉత్పన్నం చేశాడు.

దైవం కోసం తన ఆశలు, అభిరుచుఉ సమాధి చేసినవాడే వాస్తవానికి దైవ సమక్షంలో అందరికన్నా ఎవక్కువగా ఆదరణీయుడు. తనకు లభించిన విశ్రాంతిని దేవుని కోసం వదిలివేసిన వాడే, తనముందున్న కష్టనష్టాలను సయితం లక్ష్యపెట్టకుండా దేవుని వైపుకు సాగిపోయినవాడే దైవానికి ఇష్టమయిన వాడు. ప్రపంచంలో కూడబెట్టిన వాడు సఫలీకృతుడనుకుంటే అది పొరబాటు. ప్రాప్తమయి ఉన్నదాన్ని దైవమార్గంలో మనస్ఫూర్తిగా అర్పించినవాడే నిజానికి విజేత.

దైవమార్గంలో పరిశ్రమించిన కారణంగా ఆరోగ్యం పాడైపోయిన వాడే అందరికన్నా ఎక్కువ ఆరోగ్యవంతుడు. దైవమార్గంలో ఆస్తిని పోగొట్టుకున్నవాడే అందరికన్నా శ్రీమంతుడు. దైవం కోసం అన్ని హోదాలను, స్థానాలను కోల్పోయిన వాడే యదార్థానికి అందరికన్నా ఉన్నత హోదా కలవాడు. అందరికన్నా భాగ్యవంతుడు. ఎందుకంటే అతని ప్రభువు తన కరుణానుగ్రహాలను అతనిపై పుష్కలంగా కుమ్మరించేస్తాడు.

# స్వర్గీయ నైతికత

దేవుడు సృష్టించిన స్వర్గలోకంలో వసింపజేయటానికి ఎటువంటి మానవులు కావాలో తెలుసుకోగోరేవారి కోసం దానికి సంబంధించిన ఒక నమూనాను ఆయన ప్రస్తుత ప్రపంచంలో నెలకొల్పాడు. ఎవరయితే దేవుని శాశ్వతమయిన అనుగ్రహాలలో భాగం పొందాలనుకుంటాడో అతను దైవాభీష్టమే తన అభీష్టంగా గుర్తించాలి. దైవ విధేయతా భావంతోనే ప్రపంచంలో మనుగడ సాగించాలి.

సృష్టిలో ఇనుము,ఉక్కు రూపంలో కానవచ్చేదంతా మానవుని స్థిరచిత్తానికి వజ్రసంకల్పానికి అద్దంపడుతోంది. శిలలో నుంచి ప్రవహించే నీళ్లు, మానవుడు తమలాగా మృదుస్వభావాన్ని అలవరచుకోవాలని చెబుతున్నాయి. ప్రకృతి యొక్క తిరుగులేని శాసనాలు మానవుడ్ని వాగ్దాన పాలనచేయమని శాసిస్తున్నాయి. భౌతిక ప్రపంచంలో రంగు, రుచి, వాసన కలిగిన వస్తువులన్నీ సంతోష దాయకమయిన వ్యవహారం చేయవలసిందిగా మానవాళిని చెబుతున్నాయి. గగనతలంలోని కోట్లాది నక్షత్రాలు నిరంతరాయంగా కదలుతున్నాయి. కాని వాటి మధ్య ఎలాంటి ఘర్షణగాని అస్తవ్యస్తతగాని లేదు. అపురూపమయిన ఈ ఆదర్శం ద్వారా అవి మానవులు తమ కార్యపరిధులలో ఘర్షణకు దిగకుండా ఎవరి పాత్రను వారు సవ్యంగా పోషించాలని కోరుతున్నాయి. వృక్షాలు కార్బన్‌ను స్వీకరించి ఆక్సిజన్‌ను మనవైపుకు వదులుతాయి. ఈ మహోపకారం ద్వారా అవిచాటి చెబుతున్నదేమిటీ? మానవులైన మీరు, మీ పట్ల అనుచితంగా వ్యవహరించే వారిపట్ల సయితం మీరు మంచిగా వ్యవహరించమని కాదా? పర్వతాలు, ఇంకా నిలబడి ఉన్న తదితర వస్తువులు తమ నీడను భూమిపై పరచివేసి విధేయతను చాటుతున్నాయి. తమలాగే ప్రతిమనిషీ వినమ్రతా భావాన్ని అలవరచుకోవాలని అవి నొక్కి పలుకుతున్నాయి. ఏ మనిషీ మరొకనిపై ఆగ్రహించరాదని, ఎవరూ తమ ఎదుటివారికన్నా గొప్పవాడినని భావించరాదని బోధిస్తున్నాయి.

# స్వర్గవాసులు

ఎవరయితే దైవగ్రంథం ప్రాతిపదికలపై నిలబడతారో వారిపై దేవుని కానుకలు వర్షిస్తాయి. పరలోకంలో వారికి శుభవార్తలు వినిపించబడతాయి. అయితే ఈకానుకలు వంశం రీత్యానో, లేక జాతి రీత్యానో ప్రదానంచేయబడవు. అవి కేవలం ఉత్తమ నీతినడవడిక ప్రాతిపదికపైనే లభిస్తాయి. తరువాతి తరాలవారు ఈ వ్యత్యాసాన్ని విస్మరించి, తాము సదాచరణ చేసినా చేయకపోయినా దైవవాగ్దానం తమ విషయంలో నెరవేరితీరుతుందని నిర్ద్వంద్వంగా చెబుతుంటారు. తాము తప్పకుండా స్వర్గంలో ప్రవేశించగలమని ధీమా వ్యక్తంచేస్తారు.

అయితే దైవగ్రంథాన్ని అనుసరించే జాతిలో ధార్మిక చైతన్యం గనక పునరుజ్జీవం అయితే అది యదార్థదృష్టితో విషయాన్ని అర్థం చేసుకోగలుగుతుంది. దేవుని న్యాయశాసనం అంధత్వం లేదని, అక్కడ మనిషికి కర్మలకు తగ్గ ప్రతిఫలమే లభిస్తుందనీ, ఎవరినీ ఎలాంటి హెచ్చుతగ్గుల దృష్టితో చూడటం జరగదని అది తెలుసుకుంటుంది.

దీనికి భిన్నంగా ధర్మం యొక్క నిజభావన, స్ఫూర్తి అంతరిస్తే మాత్రం ప్రజావనిలో ఊహాజనిత విషయాలు ఉత్పన్నం కాసాగుతాయి. ప్రజలు ఆచరణను విడనాడి ఊహల్లో బ్రతకటం మొదలెడతారు. తాము ఫలానా వంశంతో వర్గంతో సంబంధం కలిగి ఉన్న కారణంగా, సదాచరణ చేయకపోయినా ఖచ్చితంగా తమకు స్వర్గం వరిస్తుందని నమ్ముతుంటారు.

దైవ ధర్మానుసారం, న్యాయానుసారం ప్రపంచంలో జీవించిన వారికే అసలు పరలోకపు గౌరవోన్నతులు ప్రాప్తిస్తాయి. దైవికమయిన యదార్థాలతో తమను సమన్వయం చేసుకుని మనుగడ సాగించిన వారికే స్వర్గసుఖాలు లభ్యమవుతాయి. నరకాగ్నిముందుకు రాకముందే దాన్నుండి దూరంగా పారిపోయినవారే, స్వర్గాన్ని చూడకముందే స్వర్గంకోసం తహతహలాడుతూ దానివైపుకు పరుగులు తీసిన వారే స్వర్గంలోని హాయిని అనుభవిస్తారు.

# కంటిచలువ లభించినప్పుడే

పరమ ప్రభువు తన దాసుని ఏ ఆచరణనయినా సమ్మతించి ఆమోదించినప్పుడు మనిషి ఒక రకమయిన విచిత్రానుభూతికి లోనవుతాడు. దేవుడు తన దాసునితో ఏ స్వర్గం గురించిన వాగ్దానం చేశాడో దాని సంకేతమే ఈ అనుభూతి. ఆ స్వర్గవనపు సుగంధపరిమళాన్ని విశ్వాసులు ఈ ప్రపంచంలోనే లీలగా ఆస్వాదిస్తారు. అయితే మనిషి ఇటువంటి దివ్యానుభూతులకు లోనయ్యేది ఎప్పుడు?

తన దగ్గరున్న దాన్ని సాటి మనుషులకు ఇచ్చి, దాన్ని దైవం నుండి పొందినప్పుడు!

దైవ వచనాలను పారాయణం చేస్తుండగా, ఆ పవిత్ర వచనాల ప్రభావం అతని మనోమస్తిష్కాలపై పడి, భక్తీపారవశ్యాలతో అతని కళ్ల నుండి అశృవులు టపటపారాలినపుడు!

కష్టాలు, విపత్తులు ఆసన్నమైన వేళ అతను దైవాన్ని అత్యంత దగ్గరి నుండి చూస్తున్న అనుభూతికి లోనయినపుడు!

కలత చెందిన సమయాల్లో అదురుతున్న అధరాలతో దైవసహాయాన్ని అర్థిస్తుండగా – అతను పలికే ఒక్కొక్క పలుకును దేవుడు అతని హృదయాంతరాళాలపై అప్పుడే అవతరింపజేశాడా అన్న భావన చూసేవారికి కలిగినపుడు!

ఈ అనుభూతులకు ఎవరెవరు లోనయినా వారికి దైవతోడ్పాటు ఉందనుకోవాలి. మరో మాటలో వారు దేవుని నుంచి ఆధ్యాత్మిక శక్తిని విరివిగా పొందుతున్నారు. వారు, దేవుడు తమ కోసమని ప్రత్యేకంగా ఇచ్చిన స్వర్గపు ఫలాన్ని ఆరగిస్తున్నారన్న మాట. నేడు ఈ ఫలాలు అనుభూతులు, భావాలు, భావనల రూపంలో దక్కుతున్నాయి. రేపు అవి స్వర్గం యొక్క శాశ్వతమయిన కానుకల రూపంలో అతనికి ప్రదానం చేయబడతాయి.

ప్రపంచంలో మీరు దైవానికి సన్నిహితం కాలేకపోతే పరలోకంలో మీకు దైవ సామీప్యం ఎలా లభిస్తుంది? ప్రపంచంలో దైవారాధన చేసి కంటిచలువను పొందలేకపోయిన వారు పరలోకంలో దైవానుగ్రహాలను పొందిమాత్రం కంటిచలువను ఎలా ఆస్వాదించగలుగుతారు?

# స్వర్గపు పుష్పం

విశ్వాసి స్వర్గపు పుష్పంవంటివాడు. దాని పరిమళం ప్రపంచజీవితంలో ప్రభువైక నైతికతల రూపంలో వ్యక్తమవుతూ ఉంటుంది. పరలోకంలో అది భౌతికమయిన అనుగ్రహాలుగా రూపాంతరం చెందుతుంది. దానిపేరే స్వర్గం.

నిజమయిన విశ్వాసి ఎవరంటే; పరలోక విషయాల్లో అతను గాఢంగా లీనమయిపోయి ప్రపంచాన్ని సహించి ఊరుకుంటాడు. స్వీయ సంస్కరణ పట్ల ఇతను ఎంతశ్రద్ధ వహిస్తాడంటే, ఎదుటివారు ఇతనిలోని ఎన్ని తప్పులను వేలెత్తిచూపినా చెడుగా భావించడు. పరులు తనను అగౌరవపరచినప్పటికీ దైవప్రసన్నతకోసం వారిని ఉపేక్షించి వదలేస్తాడు. అతని హృదయం దేవుని కడలిలో స్నానమాడి ఎంత స్వచ్ఛంగా, పరిశుద్ధంగా ఉంటుందంటే అది ఇతరుల అక్రమాలను మన్నించి వదిలివేయటానికే ఇష్టపడుతుంది. కడకు అతని హృదయం నైతికతలో ఎంతగా రాటుదేలుతుందంటే, తనను దూషించే, తనకు బాధకలిగించే వారిని సయితం అది దీవిస్తుంది.

ఇలాంటి శుభాత్మే ప్రభువైన అల్లాహ్‌కు కావలసింది. ఇటువంటి సజ్జనులే పరలోకంలో స్వర్గం యొక్క పౌరులుగా గుర్తించబడతారు. స్వర్గం పువ్వుల వంటి సుకుమారమైన లోకం. కనుక కోమలమయిన ఆత్మలే ఇలాంటి లోకంలో నివాసయోగ్యం పొందుతాయి. ఎవరయితే తమను నకరాత్మక భావాలు ప్రతీకార వాంఛలకు అతీతంగా, ఉన్నతంగా ఉద్ధరించుకోలేకపోయారో వారు ముళ్ళ కంపలపై జీవిస్తున్నారు. అటువంటివారు పూవనాల మధ్య ఎలా నివాసయోగ్యం పొందుతారు?

ప్రజలు స్వర్గానికి ఎంతదూరాన ఉన్నారు?! అయినా వారు స్వర్గాన్ని అందుకున్నట్లే భావిస్తున్నారు (పాపం)

# దైవిక గుణాలు

స్వర్గం ఒక ఉదాహరణ ప్రాయమైన లోకం. అది ప్రత్యేకంగా దైవికమయిన ఏర్పాట్లతో నిర్మాణమవుతుంది. ప్రస్తుత ప్రపంచం కష్టాలు కడగండ్లతో నిండి ఉంటే, మరణానంతరం రాబోయే ప్రపంచం సుఖసౌఖ్యాలతో నిండి ఉంటుంది. రాబోయే ఆ శాశ్తిలోకంలో వసింపజేయటానికి తగిన మానవులను ఈ ప్రపంచంలో ఎన్నుకోవటం జరుగుతుంది.

రానున్నలోకంలో సుఖసంతోషాల మేడలు మిద్దెలలో నివసించడానికి ఎలాంటి వారుండాలంటే, వారి గుణగణాలలో నడవడికలో దైవికమయిన గుణాలు తొణకిసలాడుతూ ఉండాలి. దైవికమయిన గుణాలంటే ఏమిటి? వాటి నిదర్శనాలు నేటి ప్రపంచంలో నలువైపులా విస్తరించి ఉన్నాయి.

దైవికమయిన గుణాలను సంతరించుకున్న వారెవరంటే; వారి మనోమస్తిష్కాలు పర్వతాల ఎత్తులకు ఎదిగి ఉంటాయి. సముద్రాల వైశాల్యాలను పొంది ఉంటాయి. చల్లని గాలుల మాదిరిగా వారు ప్రజలతో ఘర్షణ పడకుండానే వారి మధ్య నుండి మెల్లగా సాగిపోతారు. నక్షత్రాలు, గ్రహాలవలె గప్‌చుప్‌గా ప్రయాణం సాగిస్తారు. సూర్యునివలె అందరికీ సమానంగా వెలుతురును పంచిపెడతారు. పువ్వువలె ఎలాంటి పేరు ప్రఖ్యాతులను ఆశించకుండానే వికసిస్తూ ఉంటారు. నదులవలె ఎలాంటి రాగద్వేషాలకు తావీయకుండా నేలపై నుంచి గలగలా పారుతూ ఉంటారు. వృక్షాలవలె తమ చల్లని నీడలను నలుగురికీ పంచిపెట్టి తమ వినయ వినమ్రతలను చాటుకుంటారు.

ఎవరయితే నేటి ప్రపంచంలో ఈ విశిష్టతలను సంతరించుకుంటారో వారే రానున్న స్వర్గలోకానికి యజమానులవుతారు.

# దేవునికోసం రాజీపడేవారు

దైవానికి తన స్వర్గంలో ప్రవేశం కల్పించటానికి ఎటువంటి యదార్థవాదులు అవసరముందంటే, వారు దైవాన్ని చూడకపోయినప్పటికీ దేవుడు తమను చూస్తున్నాడని భావించి ప్రపంచంలో జీవిస్తుండాలి. దేవుని గొప్పదనం, ఆయన అద్భుతాలు వారి మనోమస్తిష్కాలపై ఎంత గట్టిగా ముద్రవేయాలంటే ప్రతిక్షణం ఆయన వారికి జ్ఞాపకం వస్తుండాలి. అతని జీవితమంతా దేవుని చుట్టూ పరిభ్రమించసాగాలి.

దైవాన్ని విశ్వసించి, ఆయనే తన సర్వస్వంగా, తనకు ఏకైక దిక్కుగా నమ్మిన వ్యక్తి మాత్రమే, అందాలు జాలువారే స్వర్గంలో ఉండటానికి అర్హుడు. స్వయం నిర్ణయాధికారం కలిగి ఉండి కూడా దైవనియమాలకు కట్టుబడి ఉండేవాడే, స్వతంత్రుడై ఉండికూడా దేవుడు నిర్ణయించిన పరిమితులలో మసలుకునేవాడే స్వర్గంలో నివసించడానికి యోగ్యుడు.

ఈ ఉన్నత దృక్పథం, యదార్థవాదం కలిగి ఉన్న మనిషి ఆలోచనలే వేరు. అతను ఎప్పుడూ మానసిక ఒత్తిడుల నుంచి బయటపడి విషయాన్ని పరికిస్తాడు. తనను సయితం స్వీయ దృష్టితో కాకుండా యదార్థదృష్టితో తిలకిస్తాడు. ఎవరికి ముందు తలొగ్గవలసిన అవసరం అతనికి లేకున్నప్పటికీ తన నిజయజమాని ఎదుట తలవంచేస్తాడు. తన పట్ల నలువైపులా వ్యతిరేక పవనాలు వీస్తున్నప్పటికీ సత్యం కొరకు అల్లాహ్ నిర్ణయించిన హద్దుల్లో నిలకడను ప్రదర్శిస్తాడు. వాదోపవాదాలకు దిగి తన మాటను చెల్లించుకునే అవకాశాలున్నప్పటికీ సత్యం ముందు బేషరతుగా లొంగిపోతాడు. దేవుడు ప్రజలందరి ముందు ప్రత్యక్షమయ్యాక, ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో, అటువంటి పరిస్థితికి దైవాన్ని చూడక ముందే అతను లోనవుతాడు.

# స్వర్గానికి అర్హమైన నడవడిక

కోమలమయిన స్వర్గలోకంలో నివసించే యోగ్య ఉత్తములకే ఉంటుంది. వారి పరిస్థితి ఎలా ఉంటుందంటే, ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురయినా వారు నిరాశచెందకుండా సహన స్థయిర్యాలను ప్రదర్శిస్తారు. ఎవరయినా వారిని కష్టాలపాల్జేస్తుంటే వారి కోసం దైవాన్ని ప్రార్థిస్తారు. ఎవరితోనయినా ఏదయినా వ్యవహారం చేస్తే వారి హక్కులను వారికి న్యాయంగా అందజేస్తారు. ఎవరయినా తమను విమర్శిస్తే, దాన్ని చెడుగా భావించకుండా ప్రశాంత హృదయంతో వింటారు. తమకు ఫిర్యాదు ఉన్నవారి పట్ల కూడా న్యాయంగానే మసలుకుంటారు. వారిని ఎవరు పలకరించినా తమ ఉత్తమ ప్రవర్తన ద్వారా ఎదుటివారి హృదయాలను జయిస్తారు.

ప్రపంచ జీవితంలో దేవుని అపురూప పుష్పంగా మారి తన అందాలను, పరిమళాలను విరజిమ్మేవాడే నిజమయిన విశ్వాసి. ఇలాంటి పవిత్రమయిన జీవితాన్ని గడిపేభాగ్యం సతతం దైవనామస్మరణలో నిమగ్నులై ఉండేవారికే ప్రాప్తిస్తుంది. వారిస్థితి ఎలా తయారవుతుందంటే, దైవానికి తప్ప వారి ఆత్మలో ఇంకొకరికి చోటుండదు. వారి ప్రతిహృదయ స్పందనలో దైవమే ఉంటాడు. దైవభీతిలో, దైవప్రేమలో వారు మునిగి తేలుతుంటారు.

జనావళిలో తలబిరుసుతనం ప్రజ్వరిల్లుతుంటే విశ్వాసి మాత్రం సహనం, సంయమనంతో తనను అతుపులో పెట్టుకుంటాడు. విద్వేషం వీరవిహారం చేస్తుంటే ఇతనేమో ప్రేమామృతాన్ని పంచిపెట్టే ప్రయత్నంలో ఉంటాడు. జనులు అపకారానికి పూనుకుంటూ ఉండగా ఇతను ఉపకారం చేయసాగుతాడు. ఎల్లరి శ్రేయాన్ని అభిలషిస్తుంటాడు. హక్కులు కాజేయబడుతున్నచోట హక్కుల కోసం పోరాడి పీడితులకు వారి హక్కులను ఇప్పిస్తాడు. సత్యస్వీకారం విషయంలో పేరు ప్రఖ్యాతులు దెబ్బతింటాయనుకున్నప్పటికీ సత్యం వైపునే ఉంటాడు. ఒకరి సవాలుకు జవాబు ఇవ్వవలసి వస్తే అది న్యాయసమ్మతంగా ఉండేట్లు జాగ్రత్త వహిస్తాడు.

# దేవుని ప్రతినిధి

ప్రజలకు దైవసందేశం ఇచ్చేవాడు దేవుని సాగరంలో మునిగితేలుతాడు. అతనేది పలికినా దేవుని తరపున పలుకుతాడు. ఆవిధంగా అతను దేవుని రాజ్యంలో దైవగీతాలు ఆలాపించటం పరిపాటే. కాని మానవుడు ఎంతగా ప్రమత్తతకు లోనై ఉన్నాడంటే, ఎన్నెన్ని రీతులుగా అతన్ని దైవం వైపుకు పిలిచినా పట్టించుకోవటం లేదు. దైవ ధర్మం కోసం అతని హృదయవాటాలు తెరచుకోవటం లేదు.

దేవుని తరపున ప్రజలహితం కోరి పిలుపు ఇచ్చేవాడు ఉనికిలోకి రావటం అన్నది అల్లాటప్పా విషయం కాదు. ఇది ఒక యంత్రం రికార్డు మ్రోగటమంత సులువైన విషయం కాదు. అది మానవాత్మలో పుట్టే విప్లవిప్లవం వంటిది. అది జ్వాలాముఖి పర్వతాల కన్నా తీక్షణమైనది. దైవ సందేశకుడు చెప్పే ఒక్కొక్క మాట అతని గుండెల్ని తరుక్కుంటూ బయటికి వస్తుంది. అతని వ్రాత అతని రక్తాన్ని ఇంకుగా మార్చుకుని కలము ద్వారా వెలువడుతుంది. అతని గీతాలు కేవలం గీతాలు మాత్రమే మానవుని అణువణువునూ కదిలించే అపురూపనాదమవుతాయి.

కాని విచిత్రమేమిటంటే, ఇలాంటి దివ్యవచనాలకు కూడా మనిషి హృదయం కరగటం లేదు. దైవ సందేశకుడు శక్తినంతటినీ కూడదీసుకుని హెచ్చరించినప్పటికీ మనిషి గుడ్డివాడుగా, చెవిటివాడుగా వ్యవహరిస్తున్నాడు. మనిషి ముందు స్వర్గ కవాటాలు తెరువబడుతున్నాయి. కాని అతనే స్పృహలోకి రావటం లేదు. మండే అగ్ని యొక్క దృశ్యం అతని ముందు చిత్రీకరించటం జరుగుతుంది. అయినా అతని శరీరం భయంతో జలదరించటం లేదు. అతని ముందు సాష్టాంగపడటం లేదు.

మానవుడికన్నా సున్నితమయిన జీవిని దేవుడు సృష్టించలేదు. కాని మానవుడు తనకన్నా మందబుద్ధిగల జీవి ఈ సృష్టిలోనే లేదన్నట్లు వ్యవహరిస్తున్నాడు.

spiritofislam.co.in cpsglobal.org goodwordbooks.com

## Goodword Quran App



Download the free app and access the complete text and audio of the Quran in numerous languages

Inspire yourself with daily quotes, articles, videos, and audios anywhere

Share Quran passages on social media, as texts, or via email

App Store | Google Play



To inspire yourself with spiritual content, please visit:


mwk.is
mariakhan.in
goodword.net
cpsglobal.org
quranonline.org


Goodword


Goodword Books
I, Nizamuddin West Market, New Delhi - 110 013
Tel. +9111-41827083
Mob. +91-8588822672
email : info@goodwordbooks.com
www.goodwordbooks.com
www.mwkhan.com


**Contact : 9394003049, 9573522690**


This pamphlet is copyright free. Goodword gives permision to translate or publish this pamphlet into any language.















Published by :
Habib Mohd
1272, Road No. 63,
Jubliee Hills, Hyderabad - 500 033.